ఉత్తరవిశాఖ క్లాదుం: దేశభక్తుని ప్రకటన —4-వ పేజీ

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు: ఒరిస్సా మాజీ ప్రధానిప్రకటన —5-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316420

ఆంధ్రరత్న వర్ధంత్యుత్సవాలు —5-వ పేజీ

వీటో యుద్ధం ఆఖరిఘట్టం —6-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No: 1118 | Vol 32. | WEDNESDAY. 20th June, 1945. | No. 67. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

"భారతజాతీయ కాంగ్రెస్ ఏఒక వర్గానికో చెందిన సంస్థకాదు"

గాంధిజీ, వేవెల్ ఉత్తరప్రత్యుత్తరాలు

మౌలానా ఆజాద్‌కు ఆహ్వానం: మహాత్మునికోర్కె సఫలం

కాంగ్రెస్‌లో తనస్థానాన్ని గురించి బాపుజీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18: 'సిమ్లాలోజరుగు నాయకుల సభకు హాజరుకావలసినదని రాజప్రతినిధి మౌలానా అబుల్ కలమ్ ఆజాదు గారిని ఆహ్వానింపదియున్నాను. కలకత్తాలోవున్న మౌలానా గారికి ఆహ్వానము వెళ్లినది.' అని గాంధిమహాత్ముని జూన్ 16 వ తేది లేఖకు సమాధానంగా పంపిన తంతివార్తలో రాజప్రతినిధి చెప్పుచున్నాడు.

సిమ్లాసభకు కాలము ప్రతికూలముగా వున్నట్లు కనబడుచున్నదని గాంధిమహాత్ముడు జూన్ 17 తేదీ తంతివార్తలో చెప్పుచు తేదీ మార్చవలసినదని సూచించుచున్నారు. మనమ్ముడీయులకును, సవర్ణ హిందువులకును సమానప్రాతిస్థ్యమొసంగు విషయమును స్పష్టీకరింపవలసినదని గూడ సూచించుచున్నారు. ఈ విధముగా సమానత్వ మొసంగినయెడల స్వాతంత్ర్యము రానున్న సమయమున మతవిభేదము అధికారరిత్యా స్థిరీకరింపబడునని మహాత్ముడు చెప్పుచున్నాడు.

రాజప్రతినిధి సమాధాన మొసంగుచు "సభ సమావేశమగుటకు పూర్వము వివరములను చర్చించుట వాంఛనీయము కాదు. సూచనలను అంగీకరింపవలెనని గాని, నిరాకరింపవలెనని గాని సభకు ఆహూతులైనవారిష్టము కోరబడుటలేదు. సూచనలు సభలో చర్చింపబడదగినవా అనునదే ప్రస్తుత సమస్య. ఈ సమస్యకు సమాధానము చాల సహకారిగా వుండగలదు' అని చెప్పుచున్నాడు.

లేఖల పూర్తిపాఠము

జూన్ 16 తేదీన మహాత్ముడు రాజప్రతినిధికి ఈ క్రింది లేఖ పంపెను:

ప్రియమిత్రమా, నిన్న మీరు పంపిన తంతివార్త కెంతయో కృతజ్ఞుడను. అది నిన్న సా॥ 3-45 గం॥లకు అందినది. మీ తంతివార్త యిటు వచ్చుటయు, తంతి పూర్వకంగా మీరు పంపిన ఆహ్వానము అరదినట్లు తెలియజేయుచు నేను పంపిన రెండవ తంతివార్త అటు వెళ్లుటయు ఒకే సారి జరిగినట్లు స్పష్టమగుచున్నది. నా సితిమీరు బాగుగా అర్థముచేసికొనవలెననే తోపించు చుండుటచేత తంతివార్త నిచ్చుటకు బదులు సమాధానముగా ఈ లేఖ పంపుచున్నాను. ఐనప్పటికి ఈ లేఖ పంపబడినట్లు మీకు తంతివార్త నిచ్చుచున్నాను. మీరు యెప్పుడు బట్టిన నప్పుడు చూచుకొను

[illegible]

2 వ పేజీ చూడుడు

డా॥ పట్టాభి బొంబైప్రయాణం

మచిలీపట్నం, జూన్ 18: డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులు గారు కాలాగారవిముక్తులైనందుకు ప్రతిపురస్కార అభినందనములు తెలుపుశ్రీయుతులు బూలాభాయి దేశాయి, గోవిందవల్లభపంతు, ఢిల్లీ నేషనల్ కాల్ సంపాదకుడు. అయ్యదేవర కాళేశ్వరరావు, ఆత్మకూరి గోవిందాచారి, ఎం. తిరుమలరావు యస్. బాపినీడు, చాపలి నాగేశ్వరరావు యస్. జి. సాటిల్ తెలిగ్రాములిచ్చారు. శ్రీమన్లి బాబి పర్లంగాజుగారు పట్టాభి గారిని చూడవచ్చారు.

మంగళవారం సాయంత్రం బయలుదేరి వర్కింగ్ కమిటీ మీటింగుకు డాక్టరు గారు వెళుతున్నారు. (స్వ. వి.)

శ్రీ సి. రాజగోపాలాచారి

మహాత్ముని ఆహ్వానం

సెప్టపురి, జూన్ 19: బొంబాయిలో 21 వ తేదీన జరగబోయే కాంగ్రెసుకార్య సంఘసభకు హాజరుకావలసిందిగా మహాత్మాగాంధీగారు శ్రీ సి. రాజగోపాలాచారికి ప్రత్యేక ఆహ్వానం పంపించారు. శ్రీరాజగోపాలాచారిగారు ఇవాళ సాయంత్రం బొంబాయి మెయిలులో బయలుదేరి బొంబాయి వెళుతున్నారు.

పోలెండు సమస్యపై చర్చ

విధ్వంసకచర్యలు జరిపారనే నేరంపై 16 గురు పోలిష్‌నాయకుల విచారణ

మాస్కో, జూన్ 18: పోలెండు తాత్కాలిక ప్రభుత్వాన్ని విస్తరించే విషయమై సంప్రతింపుల నిమిత్తం ఇక్కడికి వచ్చిన మూడు ముఠాల పోలెండు హరు ఇవ్వాళ 11 గంటలకు మళ్లీ సమావేశమైనారు. నిన్నను వీరు నాలుగుగంటల సేపు సమావేశం జరిపారు.

ఈ మూడు ముఠాలలో ఒకటి, వార్సాలోని తాత్కాలిక ప్రభుత్వ ప్రతినిధి వర్గం ఇంకోటి, లండన్ నుంచి వచ్చినది. మూడోది, పోలెండులోనే వార్సా ప్రభుత్వంతో సంబంధంలేని డెమొక్రాటిక్ నాయకుల ప్రతినిధి వర్గం.

ఈ సమావేశాలలో ఇంకా ఒకరి నొకరు అర్థం చేసుకోవడమే జరుగుతోందని విషయాలు తెలిసినవా రంటున్నారు. ఆనధికార పరిశీలకు లేమో సహకారాలు సఫలమయ్యే సూచనలు చాలా కనపడుతున్నాయంటున్నారు.

విద్యుద్దీపాలతో ధగధగలాడుతున్న అక్టోబరు హాల్‌లో 16 గురు పోలెండు నాయకుల విచారణ ప్రారంభమైంది. ఈ నాయకుల పెద్ద మేజర్ జనరల్ లియపార్డ్ ఒకరికి ఇతరులోగడ పోలెండు దేశరక్షణసైన్యానికి అధిపతిగా ఉన్నారు.

సోవియట్ సైనికోద్యోగులకు వ్యతిరేకంగా విధ్వంసక చర్యలు చేశారనీ, దౌర్జన్యాలు జరిపారనీ, అక్రమంగా రేడియోస్టేషన్లు ఉపయోగించి సోవియట్ ప్రతికూల ప్రచారం చేశారనీ వీరిపై ఆరోపణ.

ఒకరికి గూఢచారిగా పనిచేశారని కూడా ఒక ఆరోపణ.

16 గురు నిందితులలో 15 గురు మాత్రమే కోర్టుకు హాజరయ్యారు. 16 వ అరెస్టు జ్యుడిగా ఉన్నాడు.

పోలెండు కార్యనిర్వహక కార్యవర్గానికి రెండన స్టీవ్యులవస్కి ఒక్కడుతప్ప మిగతా అందరూ పూర్తిగానో, కొంతివరకో సేరాలను అంగీకరించారు.

స్వీకారమా? తిరస్కారమా?

కన్యాన్వేషణ సాగిస్తున్న వరుని వైఖరితో కాంగ్రెస్ వైఖరి పోలిక

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

పంచగని, జూన్ 18: వేవెల్ ప్రతిపాదనలు వెలువడినవికదా, కాంగ్రెసు వైఖరి ఏవిధముగా వుంటుంది? కాంగ్రెసు వర్కింగుకమిటీ వీటిని స్వీకరిస్తుందా, తిరస్కరిస్తుందా? రేపు వర్కింగ్‌కమిటీ సమావేశంలోగాని ఈ విషయం నిర్ణయంకాదు. వైఖరి మొత్తంమీద పోలాయమానంగానే వున్నట్లు దిల్కుష్ సంభాషణల అంతర్యం తెలిసిన ఒకమిత్రుడు తెస్తున్న సామ్యాన్నిబట్టి ఊహించవలసివస్తున్నది.

జార్జి బెర్నార్డ్‌షా "నల్లపిల్ల భగవదన్వేషణ" (బ్లాక్ గరల్ ఇన్ సర్చ్ ఆఫ్ గాడ్) అని ఒక పుస్తకం వ్రాశాడనీ, ప్రస్తుత పరిస్థితిని గురించి "యువకుని కన్యాన్వేషణ" అని మనము ఒకటి వ్రాయవచ్చునని ఈ మిత్రుడు సరిపోలుస్తున్నాడు. కన్యాన్వేషణ ప్రారంభించిన యువకుడు నల్లపిల్లను పెళ్లాడడమా అందమైన తెల్లపిల్లను పెళ్లాడడమా అనే సమస్యలో పడతాడు. అబ్బే! ఇది నల్లపిల్ల దీన్ని నేనెలా పెళ్లిచేసుకోవడం? అంటాడు.

వచ్చిన పిల్ల కుర్రవాడు. అబ్బా! అలా కాదు నల్లపిల్ల అయితే మాత్రం లోపమేమిటి? చక్కని మంచిపిల్ల! ఎంత మంచి విగ్రహమో తలిదండ్రుల చూడ మంచిది; బాగా చదువుకున్నది. పైగా పెద్ద కట్నం కూడా తెస్తోంది" అని సలహా ఇస్తారు. కుర్రవాడి తల్లీ, తండ్రీ, బావ మరిది పిల్ల నల్లదైనా మంచి కట్నం వస్తుందని పెళ్లికొడుకుకు ఆశ పడతాడు. బంగారపు బొమ్మలా, పచ్చగా వుంటే కదా అని ఆ రెండు పిల్లలను పెళ్లాడినోళ్లు ఆ పిల్ల అందం తప్ప అతనికి జరిగేదేమీ లేదని ఆ కుర్రవానికి తెలుసు.

ఈ పరిస్థితులలో అనుభవజ్ఞులైన కాంగ్రెసు పెద్ద లందరూ ఏకో విధంగా ఆ నల్లపిల్లనే ఇచ్చి ముడి పెట్టాలని చూస్తున్నారా? ఏమో! నిలకడ మీద గాని సంగతి బయటపడదు.

ఆజాద్‌కు ఆహ్వానం

18 వ తేదీ సాయంత్రం అందింది

కలకత్తా, జూన్ 18: సిమ్లాలో జూన్ 25 వ తేదీన జరిగే సమావేశానికి రావలసిందని వైస్రాయి వేవెల్ పంపిన ఆహ్వానం రాష్ట్రపతి ఆజాద్‌కు అందింది. బెంగాల్ గవర్నర్ ప్రత్యేకించి ఒక మనిషిద్వారా వేవెల్ ఆహ్వానాన్ని ఆజాద్ ఇంటికి ఈ సాయంత్రం 5-30 గంటలకు అందజేశాడు.

దేశస్వాతంత్ర్యం

భారతదేశ స్వాతంత్ర్య విషయంలో వైస్రాయి వేవెల్, ఇండియా కార్యదర్శి అనౌన్సుచేసినవివరణ తృప్తికరంగా వున్నదా అని ప్రశ్నించగా, ఆ ప్రశ్నకు కాంగ్రెసు

కార్యవర్గ సమావేశానికి ముందు గాంధీ, ఆజాద్, నెహ్రూగార్ల సంప్రతింపులు

వైస్రాయి గాంధి ఉత్తరప్రత్యుత్తరాలవల్ల పరిస్థితి మరింత స్పష్టపడింది

బొంబయి, జూన్ 19: కాంగ్రెస్ అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను సిమ్లా సమావేశానికి ఆహ్వానిస్తూ అధికార ప్రకటన వెలువడడం, గాంధీకీ, వైస్రాయ్‌కీ జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు ఇంకొన్ని ప్రచురితమవడం వల్ల పరిస్థితి మరింత స్పష్టం అయింది. కాంగ్రెస్ కార్యవర్గం ఇక మహాత్ముణ్ణీ, మౌలానానూ సిమ్లా సమావేశానికి పంపేందుకు మార్గం సుగమమైంది.

కాంగ్రెస్ కార్యవర్గంవారు సిమ్లా సమావేశంలో పాల్గొనేందుకు అనుకూలంగా తీర్మానిస్తారనే ఉద్దేశంతో బొంబాయిలోని కాంగ్రెస్ అధికారులు ప్రయాణాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆజాద్, నెహ్రూ వీలైనంత త్వరలో బొంబాయి చేరేటట్లు చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

అయితే కాంగ్రెస్ కార్యవర్గం అధికారరిత్యా సమావేశ మయేందుకు ముందు ఒక రోజుపాటు గాంధీజీ ఆజాద్ నెహ్రూ గార్లతో సంప్రతించడానికి సావకాశం

[illegible]

వర్కింగు కమిటీ మాత్రమే సమాధానం ఇవ్వగలదని గాంధి తెలియజేశాడు. ఆ విషయమైన తన అభిప్రాయం తనకు లేక

8 వ పేజీ చూడుడు.

"దురభిప్రాయ పడినట్లయితే రక్షతంతులో పాల్గొనలేము"

పంచగనిలో పత్రికాప్రతినిధుల ప్రశ్నలకు గాంధిజీ సమాధానాలు

సిమ్లా సమావేశ వైఖరి ఎడల సంతృప్తి: వేవెల్, దేశాయి ప్రతిపాదనల వ్యత్యాసం

పంచగని, జూన్ 18: వేవెల్ ప్రతిపాదనలను గురించి పంచగనిలో పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నలకు మహాత్ముడు యదేచ్ఛగా సమాధానాలు ఇచ్చాడు. పత్రికా ప్రతినిధులు వేసిన ప్రశ్నలు, గాంధిజీ సమాధానాలు ఇవి:

ప్రశ్న: వైస్రాయి ప్రతిపాదనలలో కనిపించే వర్గ వివక్షత దేశాయిసూచనలో లేదన్నారు కదా. అలా అనడంలో మీ ఆరమేమిటి? సాంఘిక సమస్యా పరిష్కారానికి దేశాయి సూచన ఏవిధంగా సహాయపడగలదని మీ ఉద్దేశం?

సమాధానం: భూలాభాయి సూచనలో సవర్ణ, ఓవర్ణవర్గాలనే వివక్షణలేదు. రెండు రాజకీయపక్షాలకూ సరిసమాన ప్రాతిధ్యాన్ని దేశాయిగారు సూచించారు. భూలాభాయి సూచనా, వైస్రాయి ప్రతిపాదనలూ ఒకటే అయిన పక్షంలో నేను పెద్ద పొరబాటు పడుతున్నానన్న మాట ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నేను వేవెల్ ప్రతిపాదనను చదవలేదు.

భూలాభాయి దేశాయిగారు చేసిన సూచనను బట్టి వైస్రాయి కార్యవర్గంలో కాంగ్రెసు సంస్థ ఏ వర్గానికి చెందినవారి నైనప్పటికీ. హిందువులు కాని వారినిగాని. సవర్ణ హిందువులను, సవర్ణేతర హిందువులనుగాని మొత్తం 100 స్థానాలలో సగభాగానికి నియోగించడానికి వీలున్నది.

సవర్ణ హిందువులను మాత్రమే గాని, లేదా సవర్ణేతర హిందువులను మాత్రమే గాని కాంగ్రెసు నియమించవలసివచ్చినట్లయితే, అప్పుడు కాంగ్రెసు భారతజాతీయసంస్థ కాజాలదు.

దేశస్వాతంత్ర్యం

భారతదేశ స్వాతంత్ర్య విషయంలో వైస్రాయి వేవెల్, ఇండియా కార్యదర్శి అనౌన్సుచేసినవివరణ తృప్తికరంగా వున్నదా అని ప్రశ్నించగా, ఆ ప్రశ్నకు కాంగ్రెసు

గాంధిజీ బొంబైకి 20-వ తేదీ చేరతారు

అదేరైలులో మిగతా సభ్యుల ప్రయాణం

పంచగని, జూన్ 18: మహాత్ముడు "పక్కా క్వీన్" రైలులో ప్రయాణం చేసి జూన్ 20-వ తేదీ ఉదయం 11-35 గంటలకు బొంబై చేరుతాడు. గాంధిజీ కార్యక్రమంలో చిన్న మార్పు జరిగింది. పంచగని నుంచి 19-వ తేదీ ఉదయం 11 గంటలకే బయలుదేరుతానని ఇదివరలో ప్రకటించడమైనది. ఉదయం 11 గంటలకు బదులు అపరాహ్ణం 2 గంటలకు బయలుదేరుతాడు. 19-వ తేదీ రాత్రి మహాత్ముడు దిన్షా మెహతా ప్రకృతి చికిత్సాలయంలో వుండి, జూన్ 20-వ తేదీన బొంబై బయలుదేరుతాడు.

సర్దార్ వల్లభాయ్ పటేల్, ఆచార్య కృపలానీ, శంకరరావు దేవ్, జైరాంఖ్ దాస్ దౌలత్ రామ్ గారలు కూడా అదే రైలులో బొంబై చేరుతారు. ఆచార్య కృపలానీ—కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి—పంచగనికి 18-వ తేదీ సాయంత్రం వచ్చారు. మహారాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి దేశపాండేగారు కూడా ఈ సాయంత్రమే ఇక్కడికి వచ్చారు.

దొరికిందన్న మాట, మహాత్ముడు వీరిని కలుసుకొని 8 సంవత్సరాలైంది. అధికారిక భూలాభాయ్ దేశాయ్ పక్షం ఆయన కొక్కనికే తెలుసు. కనుక ఈ సమావేశం అనధికారం కూడా. త్వరత్వరగా నిర్ణయాలు చేయడానికి ఇది తోడ్పడుతుంది.

ఫ్రిస్కో సభకు నెహ్రూ వెళ్లివుంటే,-

ఇలా పరిణమించేది కాదని పంచగనివర్గాల భావం

'నేను నేరస్తుణ్ణికాను. కాని నేనుచెప్పిన దాన్నిబట్టి నేరస్తుణ్ణే' అని అన్నాడు ఒకరికి.

దాదాపు 400 మంది కోర్టులో కిక్కిరిసి కూచున్నారు. సోవియట్ పత్రికావిలేఖరులూ, విదేశ పత్రికా విలేఖరులూ, సోవియట్ సైనికోద్యోగులూ, మాస్కోలోని బ్రిటిషుమంత్రి ఎఫ్. కె. రాబర్ట్స్, అమెరికా రాయబారి కార్యాలయోద్యోగి ఒకడూ విచారణసమయంలో హాజరైనారు.

ప్రతివాదులు కేసువిషయమై ఏమన్నా మాట్లాడదలిస్తే మాట్లాడవలసిందన్న ప్రశ్న ఒకరికి లేచి చాలామంది మిలిటరివార్త పేర్లుచెప్పి వారిచేత సాక్ష్యం ఇప్పించవలసిందన్నాడు.

కోర్టు అధ్యక్షుడు జనరల్ ఉల్రిష్ వాళ్లెక్కడున్నారన్నాడు.

తనకు సరిగ్గా తెలియదనీ, సోవియట్ యూనియన్‌లోనే ఎక్కడో జైళ్లల్లోనో, కాంపులలోనో ఉన్నారనీ ఒకరికి అన్నాడు.

పంచగని, జూన్ 17: "ఇంతకాలం వ్యర్థ ప్రచ్ఛకుండా ప్రభుత్వంవారు ఇది పరికి జవహర్‌లాల్ నెహ్రూను విడుదల చేసి శాన్‌ఫ్రాన్సిస్కో సభకు పంపి ఉంటే, ఆ సభ ఇంత తుస్సుమనేది కాదని" ఇక్కడి కొందరు నెహ్రూ ప్రకటన మాచి వ్యాఖ్యానించారు. ఆయన ప్రకటనలో, లోక స్వాతంత్ర్యమూ, భద్రతా సోషలిస్టు రాజ్యమూ, భారత స్వాతంత్ర్యమూ మేళవించి చెప్పాడు. ఏమైనప్పటికీ వేవెల్ ప్రస్తావనలను బట్టి వైదేశిక వ్యవహారాలు భారతీయులపరం కాకతప్పదు. అయేపక్షంలో అందుకు తగినవాడు నెహ్రూయే నని ఒకరన్నారు. నెహ్రూ ప్రకటనను పురస్కరించుకొని డాక్టర్ సయ్యద్ మహమ్మద్‌తో చర్చించాను. కొన్నిసంవత్సరాల క్రితం నెహ్రూ అంతర్జాతీయ విహారం చూచి నవ్వేబాల్లం కాని, అతని సమన్వయం ఎంత నిశ్చలయింగో ఇప్పుడు తెలుస్తున్నదని ఆయన అన్నారు. ఉపన్యాసాలవల్లా రచనలవల్లకూ సైనా అమెరికా దేశాలను మనకు సుముఖంచేశాడా లేదా అని అడిగితే, అవును అనవలసిందే నన్నాడు.

పర్కింగ్ కమిటి నిర్ణయిస్తుంది

తనకు వచ్చిన ఆహ్వానాన్ని గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చర్చిందడమవుతుందనీ, వర్కింగ్ కమిటి చేసే నిర్ణయాన్ని వైస్రాయికి అందజేయడమవుతుందనీ రాష్ట్రపతి ఆజాద్ రాజప్రతినిధికి తంతివార్త ద్వారా తెలియజేశాడు.

ఆజాద్ 19 వ నే బొంబైకి ప్రయాణమవుతాడు. కార్యదర్శి జమాల్ ఖాన్ కూడా ఆయనతో వస్తాడు. ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ కూడా ఆజాదూ కార్యదర్శిగా పనిచేస్తాడు. వీరంద విమానంలో ప్రయాణమవుతారు.

బ్రిటిష్ పార్లమెంటు ఎన్నికలకు ముందే ఫలితం తేల్చాలని వేవెల్ యత్నం?

పంచగని, జూన్ 18: కాంగ్రెసు నాయకులు విడుదలై చేసిన ప్రకటనలకు కాంగ్రెసువారి తంతో పర్యవసిస్తున్నారు. 1942 ఆగస్టు 9 న అరెస్టు అయిన వారిలోకి గాంధిజీ వ్యాపిగ్రస్తులై విడుదలైనప్పుడు ఆయనెంతో కష్టపడ్డాడు. కాని, విడుదలకాక తప్పలేదు విడుదల కాగానే, రాజీయ కార్యాలకు ప్రాణం కొన్నాడు. జిన్నాతో సంభాషణలు మొదలు పెట్టాడు. కానీ ఫలించలేదు. లార్డు వేవెలుతో రాజీయ పరిష్కారానికి ప్రయత్నించాడు. కాని ఆదీ ఫలించలేదు. అప్పట్లోనే ప్రధానమంత్రి చర్చిలుకు వ్రాసిన లేఖ ఇప్పుడు నల్లపడింది. ఇప్పుడు అంతకన్నా క్లిష్టమైనపనికి పూనుకొంటున్నాడు. పూర్వంకన్నా ఎక్కువ ఉత్కృష్టంగా పెలగవలసిన తరుణం వచ్చింది. ఆయన సిద్ధాంతాలే విషయం ఇంకా నిశ్చయం కాకపోయినా బ్రిటిషు ఎన్నికల ప్రయోజనం కోసం సిమ్లాసభ ముహూర్తం పెట్టిన వేళలు ఎన్నికలు జరిగే ముందే చర్చిలుకు పరిష్కారఫలం అర్పించవలసిన శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కనుక, ఈ నవంబరు ఫిబ్రవరి లేకుండా పెట్టలేడు. అని ఇక్కడ ఊహిస్తున్నారు.

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి మరి లావణ్యము పెంపొందించును.

రాజా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. గట్టిరంగు నెత్తిని కురులను పెంచును.



గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి
1945 సం॥ జూన్ 20 బుధవారం
బు॥ ద ప 1-33 ది సా 4-11 వర్జ్యం
రా 10-20 మొ 12-10 కు.
శు॥ ఏకాదశి జూన్ 21 గురువారం
గు॥ ఏకా ప 8-11 స్వా సా 6-49 వ
రా 12-43 మొ 2-28 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ జ్యేష్ఠ శు॥ దశమి
బుధవారము

కాంగ్రెస్ సంఘాలపై ఆంక్ష

కాంగ్రెస్ పై ఇప్పటికీ ఉన్న ఆంక్ష తొలగింపబడి వుంటుందనీ, లేదా తొలగింప బడగలదనీ తాను ఆశించుతూ ఉన్నట్లు గాంధిజీ ఈ 16 వ తేదీని రాజప్రతినిధికి వ్రాసిన లేఖలో తెలిపినారు. కేంద్రప్రభుత్వ ఉత్తరువుల ననుసరించి, కాంగ్రెస్ కార్యవర్గంపై ఉండిన ఆంక్షను మాత్రము వెంటనే, అన్నిరాష్ట్ర ప్రభుత్వములూ తొలగించినవి. కాని అఖిలభారత కాంగ్రెస్ కమిటీపైగాని, ఇతర అధీన సంఘములపైగాని గల ఆంక్షలు పూర్తిగా తొలగింపబడ లేదు. అస్సామ్ రాష్ట్రములో మాత్రము మంత్రివర్గపక్షమునకూ, కాంగ్రెస్ పక్షమునకు జరిగిన ఒడంబడిక ననుసరించి ఆ రాష్ట్ర ప్రభుత్వము మాత్రము కాంగ్రెస్ పై ఆంక్షను పూర్తిగా తొలగించి కాంగ్రెస్ వాదుల కారాగార విముక్తుల చేయనారంభించింది.

అఖిలభారత కాంగ్రెస్ కమిటీపై ఆంక్షలను తొలగించిన బీహార్, వంగరాష్ట్ర ప్రభుత్వములలో, ఒక్క వంగ రాష్ట్రము మాత్రము అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులను నిర్నిబంధముగా విడుదల చేయుచున్నది. ఇతర రాష్ట్రములున్నూ ఈ విధానమును అనుసరించి కాంగ్రెస్ సంస్థలన్నింటిపై గల నిషేధములను పూర్తిగా తొలగించి నిర్బంధములో ఉన్న కాంగ్రెసు వారిని వెంటనే విడుదల చేసిన ప్రతిష్టంభనా పరిష్కారానికి రాజప్రతినిధి చేస్తూఉన్న ప్రయత్నములు ఫలించుటకు తోడ్పడినవారవుతారు.

మద్రాసు ప్రభుత్వము మాత్రం కాంగ్రెసు కార్యసంఘముపై గల ఆంక్షనే తొలగించి ఊరుకొనినది. నిర్బంధంలోఉన్న కాంగ్రెస్ వాదుల విషయమై వెనుకటి మాక్స్‌వెల్ వరవడినే దిద్దుతూ ఉన్నట్లు తెలుస్తూఉన్నది. ఇప్పటికింకనూ మన రాజధానిలో 96 మంది నిర్బంధితులున్నట్లు తెలుస్తూ ఉన్నది. వీరిని అలాగే నిర్బంధంలో ఉంచినంతమేర ప్రభుత్వము విశేషించి పొందగల ప్రయోజనము ఏమిన్నీ లేదు. కాని విడుదల ద్వారా దేశమున అనుకూలవాతావరణ మేర్పడగలదు. కొందరు అర్ధసంవత్సర పరిశీలనా ఫలితముగా త్వరలోనే విడుదల కానచ్చును. ఈ దఫాలవారి విడుదల కంటె బక్కుమ్మడిగా నిర్బంధితుల నందరినీ విడుదల చేసిన ప్రభుత్వమునకూ ప్రజలకూ మధ్య ఏర్పడిన సామరస్యం చాలావరకు తొలగిపోగలదు.

అలిపురం జైలు

ఇటీవలనే అలిపురం జైలులు నుంచి విడుదలైన నిర్బంధితులు నివేదికలనుబట్టి జైలులో భోజనవసతులు చాలా అసంతృప్తికరముగా ఉన్నవనీ, ముఖ్యంగా సి క్లాసు ఖైదీలు అందరూ ఏదో వ్యాధితో బాధపడుతూ ఉన్నారనీ తెలుస్తూఉన్నది. లోగడ మద్రాసు ప్రభుత్వం మాజీ పార్లమెంటరీ కార్యదర్శి యం. భక్తవత్సలంగారున్నూ, కేంద్ర శాసనసభాసభ్యులు ఆచార్య రంగాగారున్నూ చేసిన ప్రకటనలు అచటి పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నవో తెలియచేసినవి. ఆ తరువాత పరిస్థితులు ఏమీ మార్పు చెందలేదని నండూరి తిరుపతిరాజుగారు మాకు వ్రాసిన లేఖవల్ల తెలుస్తూఉన్నది. కాంగ్రెసు మంత్రివర్గములు ఉండగా జైలులు నిబంధనావళినీ, ఎ. బి. సి. క్లాసు తరగతుల గ్రామముల వ్యత్యాసమును తొలగించుటకు ఎట్టి ప్రయత్నమూ చేసియుండలేదు. సి. క్లాసును అలాగేఉంచి అంతకు పూర్వం ఇవ్వబడని మజ్జిగనుమాత్రం మంజూరు చేసినారు. ఇప్పటి ప్రభుత్వము జైలులు పరిస్థితులను అభివృద్ధి మార్గాన మార్పుచేయునని తలంపవీలులేదు. గారత కారాగారములను నాశకాన్ సెన్‌ట్రేషన్ మ కాముతో పోల్చి బ్రిటిష్ ప్రముఖులు తీవ్రంగా విమర్శించిన తరువాత అయినా పరిస్థితులు మారక పోవడం విపరీతంగా ఉంది.

మద్రాసు ప్రభుత్వం వారు వెన్వెంటనే జైలులు పరిస్థితుల ప్రత్యేకంగా పరిశీలించి భోజన పదార్థముల నాణ్యమును వృద్ధి చేసి ఖైదీలకు తగిన వైద్య సహాయము వెంటనే లభించు నట్లు చేయవలసి ఉన్నది.

"వీటో" యుద్ధంలో అఖరుఘట్టం

అగ్రరాజ్యాల విజయం

సాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 18. వీటో యుద్ధంలో అగ్రరాజ్య పంచకం అఖరు ఘట్టంగూడా నెగ్గేశారు. సెక్యూరిటీ కౌన్సిలులో శాశ్వతసభ్యుల (అనగా పంచకం) ఏకగ్రీవామోదాన్ని పొందితేనేతప్ప మిత్రరాజ్యప్రణాళికకు ఎట్టి సవరణ లేరాదనే సవరణను ప్రతిపాదించి నెగ్గించారు. అని రాయిటర్సు ప్రత్యేక విలేఖరి డేవిడ్ ఫ్రేడ్మన్ వ్రాస్తున్నాడు.

దక్షిణ ఆఫ్రికా డెలిగేషను సభ్యుడు డోర్డన్ గారు లోకశాంతికి భద్రతకూ ముప్పు కలిగించే పరిస్థితులనుంచి బయట పడటానికి సెక్యూరిటీ కౌన్సిలు వారే యే ఘట్టంలో ఎల్లా చెయ్యాలో వివరించారు. సంప్రదింపు, దర్యాప్తు, మధ్యవర్తిత్వం, సమాధానమార్గం, న్యాయయార్తుల నియామకం, ప్రాంతీయ సంఘ సహాయంకాని, ఏవి ఇష్టమైతే అది ఉభయపార్టీలు కోరుకోవచ్చు. (2) ఏ తగవునైనా సెక్యూరిటీ కౌన్సిలు లక్ష్యంచేసే చొన్నిసల్ల ప్రపంచ శాంతికి ముప్పుకల్గుతుందేమో ఆలోచించాలి. సభ్యత్వేహోదా గల ఏ రాజ్యమైనా, తగవుకు సంబంధం వున్నా, లేకపోయినా, సెక్యూరిటీ, కౌన్సిలువారికిగాని, అసెంబ్లీ వారికిగాని తెప్పవచ్చు. (4) ఫిలాడెల్ఫియా రాజ్యాంగ శాంతియుతమార్గ పరిష్కారానికి ఒప్పుకు తీరాలి. (5) కౌన్సిలువారు ఏ తగవునైనా పరిష్కారానికి తమ ఇష్టం వచ్చిన మార్గాన్ని అవలంబించమని కోరవచ్చు. (6) ఈ మార్గాలన్నీ విఫలమైతే పరిష్కారాన్ని కౌన్సిలువారు ఆమలు పరచటానికి చర్య తీసుకోవచ్చు.

అసెంబ్లీ అధికారాలు

స్టెటినస్, గ్రాంక్యోం డాల్ ఇవాట్ గారలు సభ్యులైన ఉపసంఘంవారు రెండు సమావేశాలు జరిపికూడా అసెంబ్లీ అధికారాలను గూర్చి రష్యాకు, ఇతర సభ్యులకూ అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని సూచించలేక పోయారు. ఇవాళ చాలా పరికి ఇది ఆటంకంగా ఉంది. అసెంబ్లీ వారికి ఫలాన ఫలాన విషయాలు మాత్రమే తేవాలని రష్యా పరిమితి ఉంచాలంటోంది.

గాంధిజీ, వేవెల్ ఉత్తరాలు

(1-వ పేజీ తరువాయి)

సందర్భమున ఒక సామ్యమును ఉదహరించెదను. దీనబంధు సి. ఎఫ్. ఆండ్రూస్ గారు మతమునకును, భారతదేశమునకును, మానవకోటికిని ఎక్కువ బాగా సేవచేయుటకుగాను కేంబ్రిడ్జిమిషనుతో సంబంధము వదలుకొనెను. బ్రిటను, భారతదేశముల మధ్య అన్నితరగతుల, అన్నిపార్టీలమధ్య సద్భావము కుదుర్చుటకు ఆయన గాఢమైన ప్రయత్నము కొలక్రమేణ యెక్కువ ప్రయోజనకారియయ్యెను. వీలైనవెంటనే కేంద్రరూప ఆక్రమించియుండిన పాత్రను నేనుగూడ ఆక్రమింపగోరుచున్నాను. ఈ అవకాశము నా కెన్నటికిని లభింపకపోవచ్చును. మానవుడు ప్రయత్నింపగలవాడు మాత్రమే.

ఇంకా ఆలోచింపవలసిన దనియు, ఇంకా సమాలోచనల జరుపవలసినదనియు మీరు సూచించితిరి. ఈరెండు నేను చేసితిని. నేరువున్న ప్రదేశము ఎర్వాడా సెంట్రల్ జైలులకు దగ్గరగావున్నది. అచ్చటి నుండి విడుదలకాగానే సర్దార్ పటేలు, శంకరరావు దేవగారలు మోటారులో పంచగనీవచ్చిరి. ఇంకను వారు యిచ్చుటనే యున్నారు. అవసరమైన కాగితములు నన్నిటిని వారికి చూపితిని. ఇప్పుడు నేను వ్రాయుచున్న దానితో వారు ఏకీభవించిరి.

మీరు తలమీద వేసికొన్నపని యెంత భారమైనదో, ఎంత సునిశితమైనదో నేను సంపూర్ణముగా గ్రహించుచున్నాను. ఈపనిలో మీరు గైకొనబోయే లక్ష్యములు అన్నిపక్షముల సహాయము సుసాధ్యమగుటకు మీకు అవసరమైయున్నది. మీ సభలో కాంగ్రెస్‌వారికి అధికారిత్వాన్ని ప్రాతినిధ్యములేనిది కాంగ్రెస్ సహాయం మీరు పొందజాలరు. మీ సభకు కాంగ్రెస్ మహా సభాధ్యక్షుడుగాని, కాంగ్రెస్ కార్యవర్గము నియమించు నురిడియోకరుగా హోజయ్ కాక పోయిన యెడల తక్కిన వర్కింగ్ కమిటీ సభ్యులను రప్పించుటకు విడుదలచేసితిరో ఆ ప్రయోజనాన్ని, ఆ ప్రధానోద్దేశ్యాన్ని విఫలమగును. నా ఊహ నిజమైనయెడల, కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని మీరు ఆహ్వానింపవలెనని సలహానొసగుచున్నాను. కాంగ్రెసుపై గల నిషేధము తొలగింపబడెనా, ఎంకను వున్నతాధికారులలో తొలగింపబడనని ఆశించుచున్నాను. భవదీయుడు,

ఎమ్. కే. గాంధి.

కాంగ్రెస్ అధ్యక్షునికి ఆహ్వానము

జూన్ 17 తేదీన రాజప్రతినిధి మహాత్మునికి ఈక్రింది తంతివార్త పంపెను. జూన్ 16 తేదీ లేఖకు వెంటనే సమాధానము పంపినందుకు అనేక సంవత్సరములు. కాని ఇటీవల నేను పంపిన తంతివార్తకు సమాధానం రానికారణమున కాంగ్రెస్ వైఖరి, నా వైఖరిగూడ అనిశ్చితముగా వున్నదని మీరు అంగీకరింతురు. కనుక అవసరమున నా సవరణను మీరు అంగీకరించి మీ పక్షమున సైనను నేను కాంగ్రెసు మహాసభాధ్యక్షుని ఆహ్వానింపరాదు. మీ 16 తేదీ తంతివార్త ననుసరించి సభవారు ఈ విషయమును చర్చించుటకు మీరు అంగీకారింపరు, అంగీకరింపజాలరు. కనుక ఏ తంతివార్తను నేను యిచ్చుట సమాధానము పంపుచున్నానో ఆ తంతివార్తపై నేను చర్యగైకొనలేరు. ఇందుకు నేను చాల విచారపడితిని పరిస్థితులు మిమ్మల్ని యింకను సమావేశపుపబంధిలేదు. రంగులూలకంగా ఉత్తర ప్రత్యుత్తరములలో జాగసుచున్నది. మీరు నిర్ణయించిన తేదీకి కాలము ప్రతికూలముగా నున్నట్లు కనిపించుచున్నది. మీకు సహాయముచేయుటకు నే నెంతో యిష్టంగా వున్నప్పటికీ, ఆలస్యముల నివార్యమను విషయమును మీరు గ్రహింతురు. తారీఖు మార్చవలెననిన్నీ, నేను లేవదీసిన సమస్యను స్పష్టీకరింపవలె నదనిన్నీ సూచించుచున్నాను. స్పష్టీకరణము సంతృప్తికరముగా నున్నయెడల ఆ లక్ష్యము లేకుండుటకు గాను మీ ఆహ్వానమును వెంటనే పంపుచున్నాను. కాంగ్రెసు వర్కింగు కమిటీ నిర్ణయమునకుగాను కాంగ్రెసుప్రధానులు వేచియున్నారని మీకు తెలుపదను. తుదినిర్ణయము ఒక సవరకు ఈ ఉత్తర ప్రత్యుత్తరములను నేను విడుదల చేయుటలేదు.

ఇంకు విషయమై మీరు నిర్ణయము గావించెదరు గాక!

రాజప్రతినిధి సమాధానము

జూను 18 తేదీ రాజప్రతినిధి మహాత్మునికి ఈక్రింది రంతివార్త సంపెరి. నిన్న మీరు పంపిన రెండు తంతివార్తలకు కృతజ్ఞుడను. సౌగ్యమైనంత త్వరలో నా ఆహ్వానము బాలానా ఆజమ్‌గారికి చేరుటకవసరమని నేను తలచుచున్నాను. కనుక కలకత్తాలో వారికి తంతివార్త నిచ్చితిని.

పార్లమెంటులో ఎమెరీగారు గావించిన ప్రకటన నేను గాంధించిన బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము సభవాటు విచారింపవలసిన విషయములైయున్నవి. ఈసభ 25 తేదీ సిమ్లాలో సమావేశ మగునని యింకను నేను ఆశించుచున్నాను. నా బ్రాడ్‌కాస్టును మార్చుకొనజాలనటుట స్పష్టము. సభకు పూర్వము దానియందలి వివరములను నిర్చించుట వాంఛనీయము కాదని నేను తలచుచున్నాను.

ఈ విషయమును యిచ్చటకే మీతో చెప్పుచుంటిని. సూచనలను యిపుడు అంగీకరింపవలసినదనిగాని, నిరాకరింపవలసినదనిగాని ఈ సమస్యతో సంబంధము కల వ్యక్తులు లేక పక్షములు యిప్పుడు కోరబడుటలేదు. సూచనలు సభలో చర్చింపబడెదనినా అను విషయము మాత్రమే యిప్పుడు విచారణీయము. ఈ సమస్యకు సమాధానము అత్యంత సహకారిగా వుండగలదు.

సభ 25 తేదీన సమావేశము కావలెనని యింకను నేను తలచుచున్నాను. అది కొంతకాలము జరుగవచ్చును. అది ప్రారంభం కాకపూర్వమే ఆలస్యము జరిగిన యెడల నది జయప్రదమగు అవకాశములు హెచ్చవు.

జూన్ 16 వ తేదీన మీరు వ్రాసిన లేఖలు, జూన్ 17 తేదీన నేను మీకు పంపిన రెండు తంతివార్తలను, జూను 17 తేదీన మీరు నాకు పంపిన రెండు తంతివార్తలను, ఈ తంతివార్తను పత్రికలకు విడుదలచేయుచున్నాను. వేవెల్.

ముస్లిం విద్యార్థుల సంఘటన

గుంటూరు, జూన్ 16: అ. భా. ముస్లిం విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు జనాబ్ యం. ఏ. హమీద్ గారును, రాష్ట్ర కు. వి. ఫెడరేషను అర్గనైజింగు కార్యదర్శి జనాబ్ ఎం. ఏ. మస్జిద్ గారును 14 వ వచ్చారు. రెండు సభలు చేశారు. షేకు మస్జిద్‌గారు అధ్యక్షుడుగను, యే. సయ్యద్ గారు ప్రధాన కార్యదర్శిగను, మహమ్మదీన్ గారు అర్గనైజింగ్ కార్యదర్శిగను, ఎం. ఏ. సలాంగారు కోశాధిపతిగను జిల్లా కు. వి. ఫెడరేషన్ కార్యవర్గ ఎన్నికలు జరిగినవి.

పల్నాడు

పిడుగురాళ్లపద్ద, బ్రాహ్మణపల్లివద్ద పిడుగుపడి యిద్దరు మరణించారు.

ఇటు బ్రిటిష్‌ప్రజలకును సహాయపడుచేయు నేను తగులకి తెలుపుచున్నాను. కాని ప్రధానసిద్ధాంతములను మానవకోటి కంతటికిని వర్తించు సిద్ధాంతములను ఆహుతిచేసి యిట్టిసహాయమును నే నెన్నటికి చేయజాలను. ఇది సహాయ మనిపించుకొనదు. నిన్నటలేఖ పూర్తిగాను సుంగుగా మీకు కావలసినయెడల దానిలోని విషయములను తంతిమూలకముగా పంపగలను.

తేదీ మార్చవలెను

జూను 17 తేదిన మహాత్ముడు రాజప్రతినిధికి ఈ క్రింది తంతివార్త పంపెను: నా 16 తేదీ లేఖకు వెంటనే సమాధానము పంపినందుకు అనేక సంవత్సరములు. కాని ఇటీవల నేను పంపిన తంతివార్తకు సమాధానం రానికారణమున కాంగ్రెస్ వైఖరి, నా వైఖరిగూడ అనిశ్చితముగా వున్నదని మీరు అంగీకరింతురు. కనుక అవసరమున నా సవరణను మీరు అంగీకరించి మీ పక్షమున సైనను నేను కాంగ్రెసు మహాసభాధ్యక్షుని ఆహ్వానింపరాదు. మీ 16 తేదీ తంతివార్త ననుసరించి సభవారు ఈ విషయమును చర్చించుటకు మీరు అంగీకారింపరు, అంగీకరింపజాలరు. కనుక ఏ తంతివార్తను నేను యిచ్చుట సమాధానము పంపుచున్నానో ఆ తంతివార్తపై నేను చర్యగైకొనలేరు. ఇందుకు నేను చాల విచారపడితిని పరిస్థితులు మిమ్మల్ని యింకను సమావేశపుపబంధిలేదు. రంగులూలకంగా ఉత్తర ప్రత్యుత్తరములలో జాగసుచున్నది. మీరు నిర్ణయించిన తేదీకి కాలము ప్రతికూలముగా నున్నట్లు కనిపించుచున్నది. మీకు సహాయముచేయుటకు నే నెంతో యిష్టంగా వున్నప్పటికీ, ఆలస్యముల నివార్యమను విషయమును మీరు గ్రహింతురు. తారీఖు మార్చవలెననిన్నీ, నేను లేవదీసిన సమస్యను స్పష్టీకరింపవలె నదనిన్నీ సూచించుచున్నాను. స్పష్టీకరణము సంతృప్తికరముగా నున్నయెడల ఆ లక్ష్యము లేకుండుటకు గాను మీ ఆహ్వానమును వెంటనే పంపుచున్నాను. కాంగ్రెసువర్కింగుకమిటీ నిర్ణయమునకుగాను కాంగ్రెసుప్రధానులు వేచియున్నారని మీకు తెలుపదను. తుదినిర్ణయము ఒక సవరకు ఈ ఉత్తర ప్రత్యుత్తరములను నేను విడుదల చేయుటలేదు.

ఇంకు విషయమై మీరు నిర్ణయము గావించెదరు గాక!

రాజప్రతినిధి సమాధానము

జూను 18 తేదీ రాజప్రతినిధి మహాత్మునికి ఈక్రింది రంతివార్త సంపెరి. నిన్న మీరు పంపిన రెండు తంతివార్తలకు కృతజ్ఞుడను. సౌగ్యమైనంత త్వరలో నా ఆహ్వానము బాలానా ఆజమ్‌గారికి చేరుటకవసరమని నేను తలచుచున్నాను. కనుక కలకత్తాలో వారికి తంతివార్త నిచ్చితిని.

పార్లమెంటులో ఎమెరీగారు గావించిన ప్రకటన నేను గాంధించిన బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము సభవాటు విచారింపవలసిన విషయములైయున్నవి. ఈసభ 25 తేదీ సిమ్లాలో సమావేశ మగునని యింకను నేను ఆశించుచున్నాను. నా బ్రాడ్‌కాస్టును మార్చుకొనజాలనటుట స్పష్టము. సభకు పూర్వము దానియందలి వివరములను నిర్చించుట వాంఛనీయము కాదని నేను తలచుచున్నాను.

ఈ విషయమును యిచ్చటకే మీతో చెప్పుచుంటిని. సూచనలను యిపుడు అంగీకరింపవలసినదనిగాని, నిరాకరింపవలసినదనిగాని ఈ సమస్యతో సంబంధము కల వ్యక్తులు లేక పక్షములు యిప్పుడు కోరబడుటలేదు. సూచనలు సభలో చర్చింపబడెదనినా అను విషయము మాత్రమే యిప్పుడు విచారణీయము. ఈ సమస్యకు సమాధానము అత్యంత సహకారిగా వుండగలదు.

సభ 25 తేదీన సమావేశము కావలెనని యింకను నేను తలచుచున్నాను. అది కొంతకాలము జరుగవచ్చును. అది ప్రారంభం కాకపూర్వమే ఆలస్యము జరిగిన యెడల నది జయప్రదమగు అవకాశములు హెచ్చవు.

జూన్ 16 వ తేదీన మీరు వ్రాసిన లేఖలు, జూన్ 17 తేదీన నేను మీకు పంపిన రెండు తంతివార్తలను, జూను 17 తేదీన మీరు నాకు పంపిన రెండు తంతివార్తలను, ఈ తంతివార్తను పత్రికలకు విడుదలచేయుచున్నాను. వేవెల్.

తిక్కనసాటి ఆంధ్రసంఘం

శ్రీ నండూరి రామకృష్ణమాచార్య

కవి, ఎంత ప్రతిభావంతుడైనను, సర్వదా తన నాలోచనలనును విస్మరింపలేడు. కవి, కావ్యధర్మమేగాక రాజ్యాంగములో పాలుపడు. సంఘములో గృహస్థుడు. గృహములో యజమాని ఇల్లు బహుముఖములలో భాసించు ఆత్మీయత కవిలో వాసనారూపమున నిద్రాణముగ హృదయాంతరములో నుండును. కవి హృదయమును కావ్యమును సంపూర్ణముగ ప్రతిఫలించును. సాంఘిక వాతావరణము ఒక్కొక్క మారు కవితాసృష్టికి రూపకల్పనలు దిద్దును. ఈదృష్టితో జూచినచో నిర్వచనోత్తర రామాయణములో తిక్కనసాటి ఆంధ్ర సాంఘికవృత్తులు అక్కడక్కడ ఛాయామాత్రముగనైన గుర్తించవచ్చును.

అయోధ్య

నిర్వచనోత్తర రామాయణము అయోధ్యావర్ణనముతో ఆరంభించుచున్నది. ఈ వర్ణన సంస్కృత రామాయణములో లేదు. తిక్కన, అయోధ్యాపురవర్ణన ఒక ఆదర్శప్రాయమైన ఆంధ్రమహానగర వర్ణనము. సుమారుమీద శతాబ్దిలో ఆంధ్రదేశములో శత్రుదుర్భేద్యమైన ఒకకోటను తిక్కన రామాయణకాలమునాటి అయోధ్యాపురికి చేర్చినాడు. ఆవిశాలమైన పరిఖ ఎత్తియిన గోపురవప్రగోపురములు, పాలిపొరములు, పాలిపొరతోన్మీక్షణ సాలభంజికలు, రత్నఖచితములైన హర్మ్యపంక్తులు ఏనుగుల గర్జితస్వారరవంబులు, బృంహితనాదములు, పవనజవనాశ్వములు ఎవి ఆనాటి కోటలలో తిరుగుచు తిక్కన స్వయముగా జూచినవే. కాదలసిన వాల్మీకిని అడుగవచ్చును. అయోధ్యాపురిలో అవి ఉన్నట్లు వాల్మీకి ఒక్కముక్కగా చెప్పలేదు. ఇంతేకాదు, అయోధ్యాపురిలో, మన్వంపు మేడలు, అల్లనమగరంపు సల్లాపరచనలు, లేతనవ్వులు, కలికి క్రేగన్నులు కరువుగట్టిపోవేసిన రూపుగల వారవని తలుగలరట. వాల్మీకి దేవలోకములో రంభాది వేశ్యలను సురించి చెప్పెనాడు గాని భూలోకములో వేశ్యలను సురించి, అందులో అయోధ్యాపురి వేశ్యలనుగురించి ప్రస్తావించలేదు. మొన్నమొన్నటివరకు, ఆంధ్రదేశమందంతట, అక్కడక్కడ నేడును తిక్కన వర్ణించిన వేశ్యలు గలరనుట యథార్థమే గదా!

ఘనసార కర్పూర పరిమళములు. నందన గంధములు గాలి పీల్పులో సుగంధమయంగెవి. గంధవహుని పరిమళములో తిక్కన ఆనాటి బిటుల రసికతను మనోజ్ఞముగ వర్ణించినాడు. ఈ బిటులు అయోధ్యానగరిలో, నేటి ఆంధ్రగ్రామములో, లేకున్నను, తిక్కననాడును రత్నాత్ర విద్యానగర వీధులలో గంధకుంకుమంతో గలిసి, మెలిసి మెలుచుండెడి వారనుట తథ్యము. వైశ్యులు, వేదవిద్యాభ్యాసులను భూసురులను, ఈనాటి వారా? యువకుల శృంగారమును తిక్కన బలితముగ వర్ణించినాడు. ఆ యువకులు ఉత్తర దేశమందలి అయోధ్యావాసులు కారనుటకు నిదర్శనము దొరికినది. ఆంధ్రయువకులు ఏ నాడును మేలిసుసు నడగరు. "పయ్యెద దూలించు లోదే నాటికిని నేటికిని తెలుగు పడుచుల అవసరత శృంగారము. చందనగంధములు, మైపూతలు, అతరంధమంజరులు నాడు మెలపు. నేడులేవు. ఆ నాడు మెలతల కొక్కలమెఱుగుపింతగ అవతేంసమండలులు గాలిలో కదలుచుండెడివి.

ఉద్యానవనములు

నేటి నగరాలలో 'పార్కు'లనేఉద్యానవనములు తెలుగునాటక్రొంగొత్తవిగావు. "పకపకసంకులత్వమున సుందరసాంద్రలతాంతపల్లవప్రకర బహుచ్ఛవిం బురపరంబు విహారవనంబు లొప్పు"నట. ఆవిహారవనములు అలనాటి అయోధ్యలో కలవో లేవో చెప్పలేనుగాని, ఆనాటి ఆంధ్రదేశములోని రాజధానులలో నున్నవని చెప్పవచ్చును. ఉపవనములను వర్ణించునప్పుడు తిక్కన ఉద్యానంగిపోయి ఉద్విగ్నులూరునట్లు వర్ణించినాడు. మత్తాళి పుష్పిత నవలతా పుంజములోపల విహరించు చుండెడిది. ఉన్మదకలకంఠకుమారుడు సహకార పల్లవ సమితిని కదల్చుచుండెడివాడు. మందమారుతములు ఆపుష్పవనములలో విహరించుచుండెడివి. ఉద్యానవనములలో లతామండపములు సేవ్యనికేతనములు సంగీతశాలయములు ఉండెడివి. రాజాంతఃపురములలో ఉద్యానవనము క్రీడారంగము. గ్రంథాంతరమున సీతారాముల వనవిహారవర్ణనమును మూలములో కంటె పెంచి తిక్కన వర్ణించబట్టి మానిన ఆంధ్రరాజులు రాణులు క్రీడావిలాస విహారములకు ఉద్యానవనములే ఆటపట్టులని తెలియుచున్నది. ఇక్షుజల క్రీడలు ఉపవనములలో జలక్రీడలకు సుందర తటాకములుండెడివి. సీతకు మూలములో చెలికత్తెలున్నట్లు కనిపించరు. తిక్కనమించిన చెలికత్తెలు నిర్వచనోత్తర రామాయణములో సీతకుగలరు. ఈ చెలికత్తెలందరు సీతకు తిక్కన మంత్రి ధర్మముగ నొసగిన పరివారముగాదు. ఆనాడు తెలుగురాణులకు అంతఃపుర వాసినులైన పరిచారికా బృందము లెక్కడను మించినట్లుండెడిది. అంతఃపురోద్యాన విహారాదులు జలక్రీడాదులు తిక్కన కాలము నాటి తెలుగు సేలసేగాక తరువాత విద్యానగర సామ్రాజ్యమునందును గూడగల ఆచారములు. ఈ విషయము విజయనగరమును సందర్శించిన విదేశ యాత్రికుల వ్రాతలవల్లగూడ తెలియుచున్నది. తిక్కన పురవర్ణనమును కోటలు ఉద్యానవనములను చదివి ఓరుగల్లు కోటలోని నేటి శిథిలావశిష్టములను జూచినప్పుడు భావుకుడు, స్వప్నములో జూచినదానిని సరిపోల్చుకొను చున్నట్లు విస్మిస్తుడవగును.

ఆచారములు - దూత

రామాయణములో కుబేరుని దూత రావణుని సందర్శించుటగలదు. కుబేరుని దూత సభలో రావణునిజూచి 'జయ' అని పల్కినాడు. సముచితముగా రాయబారమును నెరపినాడు. ఈ ఘట్టములో తిక్కన పంపినదూత యమదూతకాదు. తెలుసుదూత, చనుదెంచి 'ముందట' విభీషణుని జూచినాడు. విభీషణుడు, 'వచ్చిన కార్యమరసి' 'దానవేశ్వరుని' 'జెచ్చెర గానిపించి' నాడు, ఎదిసేయక అప్పుడు దూత, 'వినీత వేషుడై పోచ్చి' "భరతలంబురముసోకగ నాగుడై యుపాయనంబిచ్చి, కరప్రదర్శనమిం సంకుచితోపబిష్టుడై" నాడు. దూతకు వినీత వేషము తిక్కన క్రొత్తగా వేసెనో. రాజుగారికంటె ముందు రాజసోదరుని చూడవలెను. రాజసోదరుడు, 'ఎవనేయరో' రాజుగారికి జూపించినాడు. దూత నేలపై ఉరముసోకునట్లు సాష్టాంగ దండప్రణామము సల్పినాడు. తెచ్చిన బహుమానమర్పించినాడు. రాజుగారుచేదన్నతో జూపిన చోట బడిగికూర్చొనినాడు. ఇని తిక్కన కాలమునాటి తెలుగు నాటి రాజస్థాన మర్యాదలని చెప్పక చెప్పుచున్నవిగదా!

యుద్ధము

మూలములో విష్ణుమూర్తికి రాక్షసులకు ఘోర యుద్ధములు గలవు. తెలుగులో తిక్కన యుద్ధఘట్టములను వర్ణించినాడు. ఘటములు రాక్షసులుగారు. దేవతలును గారు. "కూలివనాలజూచి పెడగొంకిన వెచ్చెళ మున్నపెన్నగా సేలసుజొచ్చువారు, తమ సెయ్యరకడ్డమువచ్చువారు తిక్కన ప్రత్యేకముగా చూచిన తెలుసు హెచ్చులే. మున్నపెన్నగా సేలసుజొచ్చువారు తమ స్నేహితుల కడ్డము వచ్చువారును సంస్కృతమూలములో లేనేలేరు. "ఈక్కిలియు నేర్పులేక తనుకించి పయింబడినొచ్చువారు" మను గలరట—శక్తి, యుక్తి, కత్తి కలము తిక్కననాటి తెలుగు గూమిలో విద్యయొందినవి. యుక్తిలేని శక్తి, కలము నెరుగని కత్తినాటి వారికి వచ్చవు.

కాందిశీకులు

కుబేరుడు ఓడిపోయిన తర్వాత యక్షులు చెల్లాచెదరై కాందిశీకులయిరి. ఓడిపోయిన విషయము సంస్కృత రామాయణములో గలదుగాని కాందిశీకులయినట్లులేదు. నిజమునకు కాందిశీకులయినది యక్షప్రజలు కానేకాదు.

ఆనాటిరాజులు అన్యరాజులను జయించి స్వయము రాజధానులను తమ సలపెట్టి, స్త్రీలను చెరపెట్టి, ఆశ్రితులను పారద్రోలు చుండెడివారని తిక్కన కాలము నాటి శిలాశాసనములనుబట్టి గ్రహింపవచ్చును. ఒకవేళ శిలాశాసనములు లేకపోయిన, మనము చారిత్రికముగా అంధకార సముద్రమున మునిగిపోయెడి వారమని అనుకోనక్కరలేదు. అద్దములో వలె, ఆనాటి కాందిశీకులకష్టములు నిర్వచనోత్తర రామాయణములో ప్రతిఫలించి నేటికిని గన్పించుచున్నవి. "కాలు కొన్నంతయు గడువేగమునబాతి కనుగని చెసలందు గాడుపడియు, తలలు తీరలును గంపలు పట్టికొని గానిగా ప్రస్ఫుటవపుల గాటుపడియు, కాపుల కేతులగా పెట్టి కేలకు జబుసక్కి లోయల జాగబడియు," "బయలి మొనలుగోలు పట్టిన పెల్లున వీటి ప్రజయు నొక్కమాట యురల జెలియిద్ద లొక్కతెరువున బోవక యాకులరమ గాందిశీకులయిరి" రాజులు అన్యరాజుల రాజ్యములు జయించినప్పుడు కాందిశీకుల కష్టములను కనులార తిక్కనగాంచియుండును. ఈ వర్ణన ఏతదనుభూతి ఫలము. నాటి తెలుగువారి కష్టము లన్నియు పాసము యక్షులకుగూడ దెచ్చిపెట్టినాడు మంత్రి తిక్కన.

"పయనము చాటుబంచి సులభంబుగ బూదినము, నీరుపంట కట్టియలును గల్లు చోట్లను గడిందిమగల్, దనుపక్కకంబుగా భయమను పేరులేక నిరపాయముగా, విడియించుదున్" రాజులని సేనలు కదలినవి. ప్రపంచమంతయు జయించుచు, ఆకాశమార్గమున బోవుచు యద్భగ్నాగమన శీలులను రాక్షసులుగారు పూరిసీమ పంటకట్టెలు గలహోట్లు, తంటాలుపడి పెడకికొని విశ్రమించినవి! తెలుసుకొనుటలే.

(సశేషము)

ఫ్రెంచి సైనికులపై సిరియనుల దౌర్జన్యం

అలెప్పోలో సంఘర్షణ

సిరియా, జూన్ 18. సిరియా ప్రజలు గత శనివారం అలెప్పోలో గుమాస్తాలు చేతి బెట్టుకొని ఫ్రెంచి బారకాసులను ముట్టడించిన సందర్భంలో బ్రిటిషు సైనికులు సహాయపడవలసి వచ్చిందని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఫ్రెంచివారికులు అచ్చటి బారకాసులనుంచి ఉపసంహరించుచుండగా సిరియన్ సైనికులను ఫ్రెంచివేనను వదిలి పొవలసిందని సిరియన్ ప్రజలు కోరారు.

ఆతరువాత వారు ఫ్రెంచి సైనికుల పై దెబ్బలీగారట. ఫ్రెంచి పోలీసులు, రక్షకులు జనసమూహాన్ని ఆపలేదు. జనసమూహం బారకాసులలో తోసుకొని రావడం చూచి ఫ్రెంచి సైనికులు తుపాకులు కాల్చినారు. ఇద్దరు సివిలియనులు చనిపోయారు. సలుసురికి గాయాలు తగ

వేలం నోటీసు

శ్రీ విజయనగరం యెస్టేటు కోటిపల్లి తాణాదారు అనుబంధాలు క్రొత్త త్రవ్వులంకలు సిస్తునకు 1945 సం॥ జూలై నెల 25, 26, 27 తేదీలను నోటిసిచ్చి తాణా ఆఫీసులో శ్రీయెస్టేటు కలెక్టరువారిచే బహిరంగముగా వేలం వేయబడును. కావలయు భోగస్థులకు తాణా అమీనుగారి ప్రాయవలయును.

(సం) సి. ఎ. రామకృష్ణన్,
యెస్టేటు కలెక్టరు, విజయనగరం.

WANTED

TWO INSTRUCTORS AND one Instructress (Telugu knowing) with Y. M. C. A. Physical Training (Higher grade).

One Drawing Master with 'A' Group certificate in Drawing with T. T. C. of Higher grade.

Appointment for one year and may be continued if found satisfactory.

State Service and Terms (Christians preferred).

Apply to :

Head Master,
U. L. C. M. TRAINING SCHOOL,
RAJAHMUNDRY.

నోటిఫికేషన్

గవర్నమెంటు ఇండస్ట్రియల్ స్కూల్, బళ్లారి.

దిగువ కోర్సులలో ట్రెయినింగు పొందుటకు బళ్లారి, గవర్నమెంటు యిండస్ట్రియల్ స్కూలులో చేరగోరు అభ్యర్థులనుండి 30-6-1945 తేదివరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) జనరల్ మెకానిక్సు - 5 సం॥ కోర్సు.
(2) కొయ్యసామానులు చేయు కోర్సు - 5 సం॥ల కోర్సు.

గవర్నమెంటువారిచే అప్రూవు కాబడిన స్కీములనుబట్టి విద్యార్థులకు జీతము లివ్వబడును.

ప్రాస్పెక్టసు సంగ్రహమునకు, దరఖాస్తు ఫారమునకు, స్కూలు సూపరింటెండెంటు గారి పేర వ్రాయవలెను.

నోటీసు.

కృష్ణాపుష్కరం

ఈదిగువ నుదహరించిన పుష్కరం పిల్గ్రిం సెంటరులకు వచ్చు మనుష్యులు, బండ్లు, జంతువులు వగైరాలమీద పన్నులు, సుంకములు వసూలుచేయు అధికారము వేలం వేయబడునుగాన పాట పాటదలచినవారు లోగా॥ ఫంగి అసిస్టాంటు యింజనీయరు, ఓవరు శీయరుగార్ల ఆఫీసులలో వివరములన్నియు తెలిసికొనగలరు.

సెంటర్లు: ఇభరాంపట్నం, యెనమల కుదురు, పటమటనుణదల, మాచవరం, ముత్యాలంపాడు, మొగల్రాజపురం, విద్యాధరపురం, భవానీపురం, కొండపల్లి, కంకిపాడు, గొల్లపూడి, బెజవాడ, పామర్రు, గుడ్లవల్లేరు, ఐలూరు, శ్రీకాకుళం, పెదగ్రద్దపల్లి, చల్లపల్లి, మోపిదేవి, మాజేరు, బాపులపాడు. పాట తేది 23-6-45

ముక్త్యాల, వేదాద్రి, నాగార్జునపల్లూరు, సౌత్ వల్లూరు, పల్లూరు పుయ్యూరురోడ్డు, పోరంబోకు రెండువైపులా రాయిరకపు జగ్గయ్యపేట, పుయ్యూరు, వీరంకిలాకు. పాట తేది 25-6-45

చిలకలపూడి 16-6-45 } ఎ. ఆర్. శివస్వామి, కృష్ణాజిల్లాబోర్డు యింజనీర్.

ప్రకటన

గుడివాడ మునిసిపలు కౌన్సిలు తాలూకు యీక్రింది సమోదుచేయబడిన మార్కెట్లు పన్నులవారీలలో, 1945-46 సంవత్సరములో మిగతాభాగము అనగా 1-7-45 నుండి 31-3-46 వరకు, రుసుము వసూలు చేసుకొను హక్కును ది 27-6-45 తేదీ ఉదయం 10 గంటలకు గుడివాడ మునిసిపలు ఆఫీసులో కమీషనరుగారిచే బహిరంగముగా వేలము జరుపబడును నని అందరికి తెలియునిమిత్తము యిందుమూలముగా ప్రచురపరచడమయినది.

(1) నాటుబండ్లు మార్కెట్టు
(2) కిస్లీ మార్కెట్టు
(3) కసాయిశాల
(4) పేకలవగశాల

వేలమునకు సంబంధించిన యితర వివరములు మునిసిపలు ఆఫీసులో బహిరంగపరచుది 29-1-45 తేదీ కృష్ణాజిల్లా గెజిటులో ది 20-1-45 తేదీగల ప్రకటనలోని షరతులను గూడదగినది.

(సం) యమ్. సీతారామస్వామి,
కమీషనరు. మునిసిపల్ ఆఫీసు, గుడివాడ

Tel Jothi
జ్యోతి టన్ బ్రేస్ వజ్రములు
REGD.
ధర వివరములకు:-
K. అళగియమణవాళన్ చెట్టి & కో.,
ఫ్యాన్సీ వ్యాపారము
పరిచ్ఛేదనాళ
రాళ్లుచెక్కిన బంగారుసగలు అమ్మబడును.

క్రొత్త ప్రతిపాదనలు: నాయకుల వైఖరి

ప్రతిపాదనలయెడ పటేల్ ప్రాతికూల్యం

పంచనని, జూన్ 18: విడుదలఅయిన కాంగ్రెసు నాయకులు ఒక్కరొక్కరే సమాజభారతదేశంలో సంభాషిస్తున్నారు. పండిత్ నెహ్రూ భారతేశ్వరాజ్యాన్ని గూర్చి అంతర్జాతీయధ్యాసతో మాట్లాడుతున్నారు. ఈవిషయమై కాంగ్రెసు కార్యసంఘం తీర్మానించేస్తే చెయ్యగా వచ్చును.

వేవెల్ సూచనలు పాడువు అయితే, గడిలో పాడుబొమ్మల గతేనని ఆచార్య కృపలానీ వ్యంగ్యహాస్యం చేస్తున్నారు. ఆయన హాస్యస్వభావం మారలేదు.

డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు వస్తూనే ఉపమానాలూ, ఉపమేయాలూ చెబుతూ ఉన్నారు.

మౌలానా ఆజాద్ కాంగ్రెసు జాతీయ సంస్థప్రతిష్ఠను నిలబెడుతూ జయం పొందారు. మళ్లీ కాంగ్రెస్ మహాసంస్థ అధిపతిగా వస్తున్నారు. లోకంలోని పరతంత్ర ప్రజల శ్రేష్ఠసంస్థ కాంగ్రెస్. ఈయన అహ్మద్ నగర్ జైలులో ఉండగా అక్కడికూడా కాంగ్రెస్ కార్యసంఘాన్ని కలిపి కట్టుగా ఉంచేవారని ప్రతీతి.

శంకర్‌రావుదేవ్ ఇక్కడ గాంధీజీతో చర్చలుచేస్తూ మంచి ఊపుగా ఉండి ఎంతో తోడ్పడుతున్నాడు, గాంధీజీ పెత్తనం అంటే ఈయనకు ఎంతో భక్తి.

అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ మొదట్లో భులాభాయ్ దేశాయ్, లియాఖత్ అలీ సూచనలను పటేల్‌గారు ఏవగించుకొన్నారట. కాని ఇపుడు వాటి పర్యవసానమైన వేవెల్ సూచనలను గాంధీజీ సలహాతో నిష్పాక్షికంగా విచారిస్తున్నారట.

కాంగ్రెసు కార్యసంఘం తిరిగి బొంబాయిలో గాంధీజీ పెద్దరికాన కూడబోతున్నది. సమావేశం రెండు రోజులకన్నా జరగదు, పరిస్థితులన్నీ సింహావలోకనం చేస్తారు. గాంధీజీ సిమ్లాకు వెళ్లదలుచుకోకపోతే, ఆజాద్ పెళ్లి జాతి శ్రేయస్సునే ప్రధానంగా పెట్టుకొని పరిష్కారానికి ఉపాయ మేమైనా ఉంటుందేమో అన్వేషిస్తారు. స్వాతంత్ర్య పతాకం దిగజార్చరు. వేవెల్ సూచనల వల్ల దేశానికి స్వరాజ్యం వస్తుందా? అన్నదే ప్రధానంగా పెట్టుకొని ఆ సూచనలను కూలంకషంగా పరిశీలిస్తారు, ఆ సూచనలు అందుకు ఉపకరించకపోతే ఎలా వాటిని ఉపకరించేట్టు చేయవచ్చునో ఆలోచిస్తారు.

ఫ్రిస్కో సభలో పని ముగింపు

ప్రపంచ వ్యవస్థ నియమావళి పునః పరిశీలన

సాన్ ఫ్రాంసిస్కో, జూన్ 16: సాన్ ఫ్రాంసిస్కో సభలో చిట్టచివరి చిల్లర విషయాలన్ని ముగింపుకు వస్తున్నాయి. అయిదు భాషలలోనికి ప్రపంచ వ్యవస్థ తాలూకు నియమావళి పత్రమును తర్జుమా చేయడం పనిమిగిలిఉన్నది. రెండు మాసాలనుంచీ యీ సభ సమావేశమై తీవ్ర చర్చలను జరుపుతున్నది.

ప్రపంచ మహాసంస్థయొక్క నిబంధనావళిని 5 సం॥లకు లేదా 10 సం॥కొకమారు అప్పటి అనుభవజ్ఞానమునుబట్టి పునః పరిశీలన చేయవలెననే ప్రతిపాదన కమిటీలో మూడింట రెండువంతుల మందిచే ఆమోదింపబడలేదు. అందుచే వీగిపోయినది.

ఇటువంటి ప్రపంచ శాంతిరక్షణ సంస్థ 1931 సం॥లోనో ఉన్నట్లయితే అప్పటి సందర్భము లెట్లా ఉండేవి? జపానును ఎట్లా లొంగదీసేవారు.

ప్రపంచ భద్రతామండలిలోని అయిదు పెద్ద రాజ్యాలవారున్నూ ఏకాభిప్రాయులై, అభద్రతామండలిలోని మొత్తం 11 మంది సభ్యులలో అధిక సంఖ్యాకులు ఏకమైనట్లయితే, జపానును ఓడించడానికి ఆయా భూఖండ ప్రాంతరాజ్యాల తాలూకు సేనలనుయుద్ధానికి ఆయత్తపరచేవారు. ప్రపంచ రక్షణసంస్థలో సభ్యత్వం గల రాజ్యాలన్నియు జపానును ఓడించడానికితోడ్పడితీరాలి. ప్రపంచరాజ్యాల సేనలన్నియు జపానుపై యుద్ధమునకు సిద్ధం కాగలవు.

ఫ్రిస్కో సభ: వీటో సమస్యా పరిష్కారము

సాన్ ఫ్రాంసిస్కో, జూన్ 16 ప్రపంచ భద్రతామండలియొక్క నిబంధనావళిలో ఉత్తరోత్తర చేయబడదగిన మార్పులవిషయంలో పెద్దరాజ్యాలవారికి వీటో అధికారం ఉండకూడదని చిన్నరాజ్యాలవారు ప్రతిఘటించారు. కాని యీ ప్రతిఘటన తొలగిపోతోంది. వచ్చే శనివారంనాడు ప్రెసిడెంటు ట్రూమనుగారు యీ సభలో ఉపన్యసించి సభ మరుబుచేస్తారు. అందు కొరకై సభాధ్యక్షులు త్వరగా పూర్తిచేయుటకు వేవేగంగా పనిచేస్తున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చర్చకు రానున్న సమస్యలు

సిమ్లా సభను గురించి ఊహలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

పంచనని, జూన్ 17:

గాంధిగారూ వేవెలూ, గాంధీగారూ, ఆయన సహచరులూ ఒకర్లకొక్కర్లు ఇచ్చుకొంటూన్న టెలిగ్రాములు చదివేసరికి తల్చేళ్లం కష్టంఅవుతున్నది. ఇప్పటి ప్రస్తావనలన్నీ క్రమములో తనకు ఏ లాటి విశేషస్థాయీ అక్కరలేదని గాంధిజీ కుండపట్టి టెలిగ్రామ్‌లో వేవెల్‌కు గట్టిగా తెల్పాడు. వేవెల్‌తో గాంధిగారు మర్యాదగాను ఓపికగాను వాదించుకొన్నారు. కాంగ్రెసుకు ఎలా సలహాచెబుతున్నారో వైస్రాయికీ అలాగే సలహాచెబుతానని గాంధిజీ అంటున్నారు. తన రేడియో ప్రసంగంనుంచి అధికం అపేక్షింపకూడదని వేవెల్ అంటున్నాడు. గాంధిజీ విశేష పరచుకోవలసిందేమన్నా ఉంటే, సిమ్లాలో 24న స్వయంగామాట్లాడినప్పుడు తెలుసుకోవచ్చునని వేవెల్ అభిప్రాయం. ఈసారి విఫలమైతే, రాజకీయ హేతువువల్లనే విఫలంకావలసి వుంటుందనేది స్థూలంగా కాంగ్రెస్ ధోరణి అనిపిస్తుంది. జూన్ 24 న ఎవరికి వారు విడివిడిగా వైస్రాయిని కలుసుకోబోయేముందు గాంధిగారూ, జిన్నాగారూ పరస్పరం కలుసుకోవలెనని పలుకుబడిగలవారు సూచిస్తున్నారు. లీగు వర్కింగు కమిటీని సమావేశపరచటానికి జిన్నాగారు రాష్ట్రపతి ఆజాద్‌కన్నా ఇబ్బంది పడవలసిందిఉండదు. బొంబాయిలోనే లీగు కార్యసంఘసమావేశం జరగవచ్చును.

నిరుడు గాంధీ జిన్నా సంభాషణలు భగ్నమయ్యేముందు జిన్నాకు వ్రాసిన ఆఖరి ఉత్తరాల్లో గాంధీగారు లీగుకార్యసంఘసభలో ఉపన్యసించే అవకాశం ఇవ్వమని అడిగిన సంగతి, జిన్నా నిరాకరించిన సంగతీ ఈ సందర్భంలో జ్ఞాపకం వస్తున్నది. ఇప్పట్లో కాంగ్రెస్ కార్యసంఘం, లీగు కార్యవర్గమూ కలిసి సమావేశమై ఒకపద్ధతికి ఏకీభవించి తమ తమ నాయకులద్వారా వైస్రాయికి ఉమ్మడి సూచనలు తెలిపి ఇక భారత ప్రభుత్వాధికారం భారతప్రజలపరం చేయవలసిందిగా వేవెల్‌కు తెలియచెబుతారనిన్నీ కొందరు ఊబలాటపరులు సూచిస్తున్నారు.

వేవెల్ ప్రస్తావనా చర్చ ఇక్కడ చాలావరకు సఫలించింది. ప్రస్తావనల్లోఉన్న ముఖ్యులోపాలు ఏవేవో జాబితా వ్రాస్తున్నారు. ఏ విధంగా లోట్లు సవరించాలో అదీ నిర్దేశిస్తున్నారు. భారత స్వరాజ్య విషయం ఈసూచనల్లో ఇంతకుముందే అంగీకృతమని అమెరికా కడపటి ఉపన్యాసంలో మరింత అంగీకృతంగా ఉందని వైస్రాయి గాంధిజీకి పంపిన జాబాబువల్ల విశదమౌతున్నది. జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటనవల్ల వ్యక్తమైన అభ్యంతరం ఇందువల్ల తీరుతున్నది. కానీ, ఈ ప్రస్తావనలు ఉన్నవిఉన్నట్లుగా స్వాతంత్ర్యలక్ష్యం కేసి తీసుకు పోయేవేనా? అన్నది గడ్డుప్రశ్నగా ఉన్నది. ఈ ప్రశ్నమనురించి జంకుకొంకులు చాలా ఉన్నవి. బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధులమాట మాత్రమే ఇందుకు చాలదని అనుకుంటున్నారు. వేవెల్‌సూచనల్లో ఏం మార్చినా ఈ అభ్యంతరాన్ని సమాధాన పరిచేదిగా ఉండాలి. అంత్యపరిష్కారం సుకరం కాదని ఒప్పుకుంటున్నారు. కనుక, సూచనలను అంగీకరించడమా? నిరాకరించడమా అన్నప్రశ్న ఇప్పటప్పుడే ఉదయించును. ఏతావతా వైస్రాయి వేవెల్ గాంధిజీ మాటలను ఎంతవరకు వినుకుంటాడు అన్నదే ప్రధానం ఔతుంది. కాంగ్రెస్ వేవెల్ మంతనాలు ఎలా జరుగుతున్నదీ తెలియగానే తదనుగుణంగా జిన్నామాటలూ ఫక్కీ మార్చుకుంటాడని అనుకుంటున్నారు.

కాంగ్రెసు కార్యసంఘం సమావేశమైనప్పుడు చర్చించుకోనేది ఒక్క వేవెల్ ప్రస్తావనలేకాదు. 34 నెలల తరువాత ఈ సంఘంవారు మళ్లీ సమావేశమౌతున్నారు. ప్రధానంగా దేశంలోని రాజకీయస్థితిని విచారించుకోవలసి ఉంటుంది, కాంగ్రెసు సంస్థమీద ఆంక్ష పూర్తిగా తొలగుతున్నందున తిరిగి కాంగ్రెస్ యంత్రాన్ని అమరుచేసి నడిపించవలసి ఉంది.

సిమ్లా సభలో కాంగ్రెస్ ప్రాతినిధ్య విషయమై పట్టింపువద్దని కొందరు బాధ్యత తెలిసినవారే గాంధిజీకి సలహా చెబుతున్నారు. కాని వైస్రాయి వరించినవారి విషయమై రాజకీయంగాను ఇతరంగాను దోత్తకమౌతున్న అర్థాంతరాన్ని గాంధిజీ ఉపేక్షించడం కుదరదు. కాంగ్రెస్ తరఫున రాష్ట్రపతి ఆజాద్ ఆ సభకు వెళ్లవలసిందే. వెళ్లితీరతారు. అని కాంగ్రెస్ బృందాల్లో ఘంటాపథంగా చెబుతున్నారు. ఆ విషయమై సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇవాళచేసిన ప్రకటన నిష్కర్షగా ఉంది. ఆయన ప్రకటనా తాత్పర్యం వెంటనే స్ఫురించేదానికన్న మరింత గర్భితంగా ఉంటుంది. ఇప్పటి ఆహ్వానపుతనిఖీలన్నను పూర్వం జిన్నాగారు ఘోషిస్తూ వచ్చిన కోరికలజల్లనూ కాంగ్రెసుకు మతకవళికలు కల్పించినట్లుంది. కాని పటేలుగారు శక్తిసామర్థ్యాలను బట్టి కాంగ్రెసు ప్రతినిధులను నియమించుకొనే హక్కు ఉంటుందని వక్కాణిస్తున్నారు. శేవలం ముస్లింలనో, లేక పార్శీలనో, లేక, క్రైస్తవులనో వైస్రాయి కార్యనిర్వాహక వర్గానికి కార్యవర్గ సభ్యులుగా కాంగ్రెసు తన ప్రతినిధులను నియమించే హక్కు వుంది.

ప్రాతినిధ్యం విషయంలో కాంగ్రెసుకూ ముస్లింలీగుకూ సరిసమానభాగం కల్గించటం గాంధీగారిని అంతబాధించదని కడపటి వార్తలవల్ల తెలుస్తున్నది. అయితే సవర్ణ హిందువులకూ ముస్లింలకూ సరిసమానత్వం కల్పించే విషయం ఆయనకు ఎంత మాత్రం ఒప్పదలకాదు. అందుకు పరీక్షగానే అన్నట్లు సిమ్లాసభలో కాంగ్రెసు ప్రతినిధిగా రాష్ట్రపతి ఆజాదే ఉండవలెనని పట్టుపడుతున్నారు. కాంగ్రెసు జాతీయ సంస్థగా నిలుచుకోవలెనని ఈ విషయమై యింతగట్టిగా పట్టుపడుతున్నదని వైస్రాయి గ్రహించి ఈ పోకుడు చేతనే సభాభంగం చెయ్యదని భావిస్తున్నారు.

సిమ్లా సభను గురించి ఊహలు జోరుగా ఉన్నై. వీలయినంత తొందరలో తన సూచనలను సభవారికి విన్నవించవలెనని వైస్రాయి పడే ఆతృత గ్రహించక పోవటంలేదు. వైస్రాయితో కాంగ్రెసు నాయకుల సంభాషణలు 24 న జరిగి సిమ్లాసభ 25 న సమావేశం ఐతేను సభా పర్యవసానం 26 న జిన్నాగారు తన కార్యవర్గానికి నివేదించుకొని సవరు కార్యవర్గం వారు ఇదమిత్థమని తేల్చలేక ఇంకా సంశయ నివారణ చెయ్యమని కోరినట్లయితే సభ కార్యక్రమం మందగిస్తుంది. వేవెల్ కొంచం మెల్లిగా నడిచినందువల్ల పోయేదేమీ ఉండదు. జిన్నా మేలుకువగా ఆలోచించుకొని నిశ్చయించుకొనే వ్యవధి ఉండవచ్చును.

మద్రాసు లేబరు యూనియన్

16-6-1945 వ తేదీన వైయానియన్ సర్వసభ్య సమావేశమునందు ఈ దిగువ తీర్మానములు గావింపబడెనని ప్రధాన కార్యదర్శి తట్టాపంకట రాఘవాచార్యులు గారు వ్రాయుచున్నారు:

(1) 26-5-44 వ తేదీని కాంట్రాక్టు కమిషనరు, కార్మిక ప్రతినిధులు, కార్మిక నాయకులకు లేబరు కమిషనరు సమక్షమున జరిగిన ఒడంబడికలో ముఖ్యములయినవి; ఇతర కాంట్రాక్టులను శిబ్బందితోపాటు ప్రావిడెంటుఫండు ఏర్పాటు చేయుటకున్నూ, యూనిఫారము లు యిచ్చుటకున్నూ, సమ్మెచేసిన మూడు రోజులకు వేతనము యిచ్చుటకున్నూ, అధికారులు వెంటనే పూనుకొనవలసినదిగ, ఈ సభవారు కోరుచున్నారు.

(2) కాంట్రాక్టులను కార్మికులకు కాంట్రాక్టులను యితర శిబ్బందితోపాటు గవర్నమెంటు గెజటులో ప్రకటింపబడిన ప్రకారము 1945 వ సంవత్సరము జనవరి నుంచి అన్ని డిపార్టుమెంటుల కార్మికులకు యూనిఫారమ్సును వెంటనే యివ్వవలసినదిగా ఈ సభవారు కాంట్రాక్టులను కమిషనరుగారిని, కౌన్సిలువారిని కోరుచున్నారు.

(3) అన్ని డిపార్టుమెంటుల కార్మికులకు వారములో యిచ్చు ఒకరోజు సెలవును ఒకేదినమున యివ్వవలసినదిగ ఈ సభవారు కాంట్రాక్టులను కమిషనరుగారిని కోరుచున్నారు.

(4) ఇటీవల 22 వ డివిజనులో కన్సరు లెన్సీ రైటరును, కార్మికులకు మధ్య జరిగిన తగాయిదా సందర్భమున పనిలోనుంచి నిలిపియున్న 1. కె. మోహను, 2. సంకటేసు అను యిద్దరి సస్పెండును రద్దుచేసి తిరిగి పనిలో చేర్చుకొనవలసినదిగ ఈ సభవారు కాంట్రాక్టులను కమిషనరు గారిని కోరుచున్నారు.

గాంధిజీ సమాధానాలు

1 వ పేజీ తరువాయి

పోలేదనీ, అయితే, వర్కింగుకమిటీ అభిప్రాయమేమిటో తెలుసుకోక ఖార్యమే తన అభిప్రాయాన్ని చెప్పదలుచుకోలేదనీ కూడా మహాత్ముడు తెలియజేశాడు.

ప్రశ్న: భారతదేశ రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి వైస్రాయి వేవెల్ చేస్తున్న వ్యక్తిగత కృషి విషయమై మీ అభిప్రాయ మేమిటి?

సమాధానం: ఈ విషయంలో వేవెల్ చేసిన కృషిని తనకై తాను చెప్పుకుంటూనే గాని, మన కెవరికీ ఆ సంగతి తెలియదు.

ప్రశ్న: హిందూ మహాసభను పదలివేశారుకదా, మీ ఉద్దేశమేమిటి?

సమాధానం: ఈ సమస్యనుగురించి నేను ఆలోచించలేదు. మీరు అడుగుతున్నారు కాబట్టి, నాకు తోచింది చెబుతాను. హిందూ మహాసభను పిలవక పోవడంలో ఉద్దేశం, కాంగ్రెస్ ఏ హిందూ సంస్థగానో, ఒక వర్గానికి చెందిన సంస్థగానో భావించి హిందూ మహాసభ స్థానాన్ని కాంగ్రెసుకు ఇవ్వాలన్నదే నేమో మనం నెప్పలేము. బహుశా ఈ ఉద్దేశం అయి వుండవని ఆశిస్తున్నాను. ఒకవేళ అధికార్ల ఉద్దేశం ఇదే అయిన పక్షంలో కాంగ్రెసు ప్రస్తుతం జరుగుతున్న తంతును బహిష్కరించి దూరంగా వైదొలగనుంది.

హిందూమహాసభను పిలవకపోవడానికి మరొక కారణంకూడా చెప్పవచ్చు. అదేదంటే తాము జరపదలచిన సమావేశాన్ని వర్ణవివక్షతపై ఆధారపడకుండా చేయాలన్నది బ్రిటిషు ప్రభుత్వంవారి ఉద్దేశం కావచ్చు. అందుచేతనే, ఈకొత్త ప్రతిపాదనలను పరిశీలించడానికి రాజకీయ ప్రతినిధులను మాత్రమే ఆహ్వానించారు. బ్రిటిష్ ప్రభుత్వం వారిది సదుద్దేశమే అయి వుండవచ్చునని వీరు ఇలా నాడిస్తున్నారు కదా, ముస్లిములకు, సవర్ణ హిందువులకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వకుండా మానేమిటని ప్రశ్నించవచ్చు.

ఈ సమానప్రాతినిధ్య సూచన పెద్ద తప్పిదమే అయినప్పటికీ, తెలియకచేసిన తప్పని నేను నమ్ముతున్నట్లు ఇదివరకే ప్రకటించాను. నా అభిప్రాయం సరియైనదైతే, ఈ తప్పును సవరించుకోవడం జరుగుతుంది.

ముస్లిం మజ్లీసుసంఘాన్ని, జమియత్-ఉల్-ఉలేమా, తదితర సంఘాలను పదలివేయడానికికూడా ఇదే కారణమై వుంటుందని నా అభిప్రాయం.

సిమ్లా సమావేశంలో పాల్గొనవలసిన సభ్యులను ఎన్నుకోవడంలో ఇదివరకెన్నడూలేని అపూర్వమైన విషయందోత్తకమవుతున్నది. ఇదివరకు జరిగిన ఇట్టి సమావేశాలకు సభ్యులను ముఖ్యంగా ప్రభుత్వమే నామినేట్ చేసింది. ఈసారి 'హాజరవుతున్న ప్రతినిధులకు ప్రభుత్వం ఎటువంటి విధమైన బాధ్యతాలేదు. ప్రభుత్వానికి నచ్చు చెప్పవలసిన బాధ్యతగాని, వోటు చేయవలసిన బాధ్యతగాని వీరికి లేదు. కాంగ్రెస్ ప్రధానులు కాంగ్రెసు సంస్థ ఎటువంటిదో అటువంటి బాధ్యతగలిగి ప్రవర్తిస్తారు. లీగ్ ప్రధానులు లీగ్ సంస్థ ఎటువంటిదో అటువంటి బాధ్యత కలిగివుంటారు. నాకు తెలిసినంతవరకు ఇల్లాటి సమావేశం ఇదివరకెన్నడూ జరగలేదు.

ప్రశ్న: మౌలానా ఆజాద్‌కు మొదట ఎందుకు ఆహ్వానం పంపలేదని మీ ఉద్దేశం?

సమాధానం: కాంగ్రెసు తరఫున నేనే ప్రాతినిధ్యం వహించగలనని వైస్రాయి అనుకున్నాడు. వైస్రాయి అలా అనుకునేటట్లు చేసినవారు ప్రజలే. జరిగిన పొరబాటును నేను చూపించిన తక్షణమే వైస్రాయి దాన్ని తక్షణమే తెలుసుకొని సవరించుకొన్నాడు.

మూడు ఆటంకాలు

పంచనని, జూన్ 18: సిమ్లాసమావేశం విషయమై మహాత్ముడికీ, ఆయన అనుచరులకు మధ్య ఇక్కడ సంభాషణలు జరుగుతునేవున్నవి. గాంధిజీ సిమ్లా వెళ్లడమే గనుక జరిగితే, ఆయన అటు వైస్రాయికీ, ఇటు కాంగ్రెస్ వర్కింగు కమిటీకికూడా సలహాదారుగా వుంటారు. ఆయన సిమ్లావెళ్లడం నిర్ధారణ అయితే, ఒక ఆంటంక తీరినట్టే భావించవచ్చు; వేవెల్ ఆజాద్‌నుకూడా ఆహ్వానించాడు కాబట్టి రెండో ఆటంకమూ తొలగినట్లే, కాంగ్రెసుకు, ముస్లిం లీగుకూ సమాన ప్రాతినిధ్యం వుండాలని మహాత్ముని సూచన సవర్ణ హిందువులకూ, ముస్లిములకూ సమాన ప్రాతినిధ్యాన్ని గాంధిజీ కోరకపోవలేదు. లీగుకు, కాంగ్రెసుకూ సమానస్థానం లభ్యమైతే, మూడో ఆటంకమూ తీరినట్లే.

జనరల్ ఐసెన్ హోవర్

అమెరికాలో ఘనమగు స్వాగతం

వాషింగ్టన్, జూన్ 18: యూరోపులో మిత్రి దండనాయకుడు పదుపుటకు వెళ్లిన జనరలు ఐసెన్ హోవర్ గారు ప్రథమ పర్యాయం యీ దినం తిరిగి అమెరికాకువచ్చారు. వారు విమానాశ్రయంలో దిగ్గానే ఆయన పతి ఆయనను కౌగలించుకొని స్వాగతమిచ్చెను.

విప్లవ పంథాలను వదిలేరు సుమా!

నెహ్రూ హెచ్చరిక

ఫిలిబిట్, జూన్ 18: పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు లక్నోకు వెళుతూ నిన్నటి రాత్రి ఇక్కడ రైల్వేస్టేషన్లో ఆగినప్పుడు గూడ్సుషెడ్‌కని కూడిన ప్రజలను ఉద్దేశించి 'విప్లవపంథాలను వదలిపెట్టుకోవేమి సుమా' అని హెచ్చరించారు.

శ్రీక. చంద్రమౌళి పరామర్శ

తెనాలి, జూన్ 19: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు కల్లూరి చంద్రమౌళిగారు ఇల్లా ప్రాస్తున్నారు: డాక్టరు పట్టాభిగారి అల్లుడు తల్లాప్రగడ రామారావుగారి ఆకస్మిక మృతికి సానుభూతి తెలుపుతున్నాను. విశేషంగా దేశాన్ని సేవించవలసిన యీ సమయంలో డాక్టరు పట్టాభిగారికి సంభవించిన యీ దుఃఖానికి విచారిస్తూ పరామర్శ చేస్తున్నాను.

పిడుగులు

కపిలేశ్వరపురం

కృష్ణాజిల్లా కపిలేశ్వరపురంలో ఈ 10 న గాలివాన ప్రారంభమై పిడుగుపడి ఒక పెన్నవాడు మరణించాడు. మరి యిద్దరు కోలుకున్నారు.

పాపినేనిపల్లి

కంభంతాలూకా పాపినేనిపల్లిలో పిడుగులుపడి యిద్దరు చనిపోయారు.

అగ్నిదాహం

టెక్కలిలో 13 న దాదాపు 25 పూరి యిళ్లు దగ్ధమైనవి.

రామచంద్రపురం తాలూకా కేశవరంలో సుమారు 70 ఇళ్లు కాలిపోయినవి. నష్టం 10 వేలని అంచనా.

గుంటూరుజిల్లా పొన్నేకల్లులో 91 ఇళ్లు దగ్ధమైనవి. ఇందులో 80 పేదలైన మాలమాదిగలవి. 70 వేల రూకా నష్టం అని అంచనా.

బాపట్లతాలూకా పిట్టువారిపాలెంలో ఈ 13 న 150 ఇళ్లుకాలినవి. దాదాపు 40 వేల విలువగల ఆస్తినష్టమైనది.

తిరుత్తణి హరిజనవాడలో జూన్ 12న 40 ఇళ్లు దగ్ధమైనది.

లండన్ వెండి మార్కెటు

లండన్, జూన్ 18:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25⅝	25⅝
వాయిదా	25⅝	25⅝

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-8
హాజరు పౌ. 8-12-3 పౌ 8-12-3

రాజవైద్య బి. యస్. రావుగారి

సంజాం ఆయుర్వేదిక్ ఫార్మసీ, బరంపురం

"కార్చిచ్చువంటిది"

"భ్రమరమారి మూర్ఛను గోమూత్రముతో నాలుగు నెలలవరకు శిరోరుగుపైని రుద్ది అచ్చోచ్చుకొంటిని. 15 సంవత్సరములనుండి యున్న తెల్లజుట్టు (స్వేతకుష్ఠు) మాయమైపోయినది. భ్రమరమారి మూర్ఛను స్వేతకుష్ఠు గోగము నిశ్శేషము చేయుటకు కార్చిచ్చు వంటి దని నాకు దృఢవిశ్వాసము."

(సం) దీనబంధుపారిదా,
(3) రామచంద్రపురం.

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు, వెగ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఘనసారచందిని

దగలు, అంటు, గనేరియాకు వజ్రాయుధం - ఘనసార చందిని సహా రూ. 2—8—0.
ఎ. ఎ. అండ్ కో., పెరిదేపి, నెల్లూరుజిల్లా

ఈశ్వర్స్ "గనోక్వెల్"

అన్నిసెగలనుఅద్భుతముగతగ్గించును
(అన్నిమందులషాపులలో)
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

1890 యిండియన్ రైల్వేస్ యక్టు 9 సెక్షను 55 & 56 క్రింద నోటీసు

అమ్మకము నోటీసు

ఇందునూలమున తెలియజేయునదేమనగా, కింద తెలిపిన సరుకులను పదరు కలెక్టరీ వెలివరీ తీసికొననందున ఆవిజెజవాడ రిజర్వుషెడ్ (బ్రాడ్ గేజ్)యందు నిలవయున్నవి. 1945-వ సం॥ జూలై 7 వ తేదీలోగా కలెక్టరీ వాటిని రైల్వేవారికి యిచ్చవలసిన చార్జీ యథాతథము చెల్లించి వెలివరి తీసికొనకపోయిన యెడల అవి ఆనాడు పగలు 12 గంటలకు అనంతరమే బహిరంగ వేలములో విక్రయింపబడును. సరుకుల ప్రమాణము, రకము సురించి తృప్తి జెందుటకుగాను కొనదలచుకొన్న వారు సరుకులను యెప్పుడైనను పరీక్షచేసికొనవచ్చును. తాము పరీక్ష చేసికొనదలచుకున్న విషయము, బెజవాడ, జాయింటు స్టేషను మాష్టరుగారికి ముందుగా తెలియపరచవలసియున్నది. అటువంటి పరీక్ష అనుమతించునట్లుగా జాయింటు స్టేషను మాష్టరుగారికి యిన్‌స్ట్రక్షన్సు యివ్వబడినవి.

కలెక్షన్ పాయింటు: చింతామణిపుండి బెజవాడకు యిన్‌వాయిస్ నెం 4 ఆఫ్ 10/10, 11 ఆఫ్ 22/10, మరియు 12 ఆఫ్ 22/10/44 క్రింద బుక్కింగు చేయబడిన 30, 30, 30 కట్టల చింతపండు డెలివరీకాక నిలవయున్నది.

ఇన్‌వాయిసు కాబడిన తూకము: ఒక్కొక లాటు 45 మణుసులు.

పంపినవారి పేరు: మాకం సుబ్బయ్య అండ్ సన్స.

కలెక్షనీ పేరు: సెల్టు.

సరకులు: రొక్కము చెల్లించవలెను.

ఈ పాట అనంతరము, వివరణలోను, తూకములోను, లోపము లున్నప్పటికిగూడ పాట మొత్తము చెల్లించుటకుగాని, సరుకును డెలివరీ తీసికొనిపోవుటకు గాని, కొనుగోల


ప్రసిద్ధిచెందిన చిప్టీడైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు
భారతదేశమున తరతరాల నుంచి వేలకొలది పనిచేయుచున్నవి.
సోల్ ఏజంట్లు :
కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,
ఇంజనీర్లు, బెజవాడ.

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు 1959-61 వ సం॥ల రెండవ విక్టరీ ఋణమును - గురించిన విషయములు

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు మొదటి విక్టరీ ఋణము (1957) పదునొకండు నెలలు లోపుగానే అనగా 1945వ సం॥ ఫిబ్రవరిలో 112 కోట్ల రూపాయలకు మించిన ఋణమియ్యబడిన తర్వాత తిరిగి తీసికొనబడినది.

అదే విధమైన ఉత్తమ షరతులమీద జారీచేయబడిన నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే రెండవ (1959-61వ సం॥ష) విక్టరీ ఋణము మరల తెరవబడునంతవరకు, ఇప్పుడు అమలులో వున్నది.

ఈ ఋణపత్రము మీ బ్యాంకర్లద్వారా కొనవచ్చును వారు అన్ని విషయములను చేయగలరు. లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో లేక ఇతర స్థలములందుండు ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియావారి బ్రాంచిలో లేక ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైన మీరు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

సంవత్సర మొదటికి నూటికి 3 వంతుల రేటు చొప్పున (డివిడెండ్ల) లాభములో భాగములు నుండి అదాయపుపన్నును తీసివేయగా మిగిలిన వైశాఖ ఆగస్టు 15వ తేదీనను, ఏప్రిలు 15వ తేదీనను సంవత్సరమునకు రెండు సార్లు మీ పైదీనామునకు పంపబడును.

ఈ ఋణములో మీరు ఎంత మొత్తమునైననుగాని దాచుకొనవచ్చును

మూలధనము భద్రముగానుండునని చూచి యివ్వబడినది. సరళ ఋణమును అసలు విడుదలకు 1959వ సం॥ ఆగస్టు 15వ తేదీ కంటె ముందుగాకానుండ, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదీకంటె ఆలస్యము కాకుండ విడుదలచేసినా నవచ్చును.

మీరు దాచుకొన్న మొత్తమును ఏకాలమందైనను మీరు తీసికొనవచ్చును. ఏలనన, సరళ ఋణము మార్కెటులో ఎప్పుడు పడితే అప్పుడు క్రయమగును, కనుక ఇప్పుడే దాచి పెట్టుకొనుడు.

అదాయపు పన్ను చెల్లింపదగినదైనచో, లేక తక్కువ రేటు చొప్పున అదాయపు పన్ను చెల్లింపవలసిన వారకు ఋణదాతలకు అదాయపు పన్నులో ముంతా ఇవ్వబడును.

AAA 222

డబ్బును కూడబెట్టి అప్పుగానీయండి నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే 1959-61 వ సం॥ల రెండవ విక్టరీ ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

రాష్ట్రవార్తలు

పెడన

పెడనలో ఉమామహేశ్వర గ్రంథాలయ, భట్టనసుంధరాదేవి వసూజన రాత్రి పాఠశాలల వార్షికోత్సవములూ, వసుంధరాదేవి వర్ధంతీ ఈ 8 న జరిగినవి. ముగ్గురాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను పై సందర్భంలో జరిగిన సభలో శేకువల్ల రామచంద్రరావు, ఏ. శ్రీమతి నాంచారమ్మ మొదలయినవారు ఉపన్యసించారు.

తుని

చక్కా నూకరాజుగారి అధ్యక్షతను ఈ 8 న రిహాబిలిటేషన్ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ స్థాపించారు. నేమాని కామరాజుగారు అధ్యక్షులుగా, కొడుకుల వెంకటనరసింహంగారు కార్యదర్శిగా ఎన్నికలు జరిగినవి.

చినపాలెం

మహిళాసంఘం సర్వసభ్య సమావేశం ఈ 10 న శ్రీమతి శేకూరి దుర్గమ్మగారి అధ్యక్షతను జరిగింది. రెండేండ్లనుంచీ ఆందోళన చేస్తున్నా, హాయిఖానాబొగ్గు కట్టించే విషయం అశ్రద్ధచేస్తున్న పంచాయతీబోర్డుపై నిరసన తెల్పారు.

సూళ్లూరుపేట

పంచాయతీబోర్డు పరిపాలనలో తోడ్పడుటానికి ఈ 11 న పంచాయతీ బోర్డు టెనెన్సీస్ అండ్ రేటుపేయర్స్ అసోసియేషన్ స్థాపించబడింది. లబ్బిశెట్టి వీరాస్వామిశెట్టిగారిని అధ్యక్షులుగాను, ఆలపాటి వెంగయ్యశెట్టిగారిని కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

ఖర్గపురం

ఖరగ్‌పూరు ఆంధ్ర నూతనజనవాసం ఘానికి బదియా సన్యాసిగారు అధ్యక్షులుగా, మన్యాల సుబ్రహ్మణ్యంగారు కార్యదర్శిగా ఎన్నిక అయినారు

హిందూపురం

పోలీసులూ, రెవెన్యూవారూ కలిసి హిందూపురం భద్రయ్య (జవులివ్యాపారుడు) గారి ఇల్లు సోదాచేసి దాదాపు 1 శేలు మిల్లుగుడ్డలను పట్టుకొన్నారు. నూకం రామలింగయ్యగారి ఈ 9 న సోదాచేసి సుమారు 5 శేళ్ల మిల్లుగుడ్డలను పట్టుకొన్నారు.

గురజాల

పల్నాడుతాలూకా రాడికల్ డెమొక్రాటిక్ పార్టీ సభ్యుల సమావేశం ఈ 7 న గురజాలలో జరిగింది. గురజాలలో పార్టీ ఆఫీసు పెట్టడానికి నిశ్చయించారు.

తిరుపతి

బ్రాహ్మణేతరవిద్యార్థులు ఏ. పల్లయ్య డి. పూర్ణచంద్రరావుగార్లు అద్వైత వేదాంత పరీక్షయందు ఉత్తీర్ణులయినారు. వీరు ఈ సం. తిరుపతి వెంకటేశ్వర పాఠశాల నుండి పరీక్షకు బయల్దేరారు.

జిల్లా గ్రామోద్యోగుల సంఘం ఈ 8 న తిరుపతిలో సమావేశమైంది. ధీమా రెడ్డిగారు అధ్యక్షులుగాను, వి. వి. చౌదరిగారు కార్యదర్శిగాను కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

నాయకుల సంచారం

గొట్టిపాటి బ్రహ్మయ్య, గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, కొప్పరాజు బసవయ్య, తంగిరాల పిచ్చయ్యశాస్త్రి, యార్లగడ్డ శేషయ్యగార్లు పోతర్లంక, తిప్పలకట్ట, ఆముదాల్లంక మొదలయిన గ్రామాల్లో నిర్మాణకార్యక్రమ ప్రచారం చేశారు. కాంగ్రెసు సిద్ధాంతాలను బోధించారు.

కిష్కింధపాలెం

కిష్కింధ పాలెంలో కొల్లి పరియ్యగారి అధ్యక్షతను ఈ 13 న సభ జరిగింది. కల్లూరి చంద్రమౌళిగారు సభను ప్రారంభించారు. షేక్ ఇస్మాయిల్, గొట్టిపాటి వెంకటసుబ్బయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, యార్లగడ్డ శేషయ్యగార్లు ఉపన్యసించారు.

తెలప్రోలు

గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతను ఈ 6 న నిర్మాణ కార్యక్రమాన్ని గురించి తేలప్రోలులో సభజరిగింది. కల్లూరి చంద్రమౌళిగారు, నీలం సంజీవరెడ్డి, మాగంటి బాపినీడు, కాశీనాథుని పూర్ణమల్లి కార్జునుడు, ఆరుమల్ల సుబ్బారెడ్డిగార్లు ఉపన్యసించారు.

సత్తెనపల్లి

తాలూకా కాంగ్రెసు సమితి సర్వసభ్య సమావేశం బత్తుల రామదాసుగారి అధ్యక్షతను ఈ 9 న జరిగింది. వి. సత్యనారాయణరెడ్డిగారు మాట్లాడారు. నిర్మాణ కార్యక్రమ నిధి వసూలుకు ప్రారంభించారు.

పెళ్లిళ్లు

రాజమండ్రి ఆంధ్ర బ్యాంకు ఏజెంటు పేటూరి రామమూర్తిగారి పుత్రిక చి. సౌ. లక్ష్మీకాంతమునకూ, కొలచన శంకరం (పలివెల)గారికి ఈ 15 న రాజమండ్రిలో వివాహం జరిగింది.

శ్రీ దినుమర్తి రామస్వామిగారి అన్నకుమారులు గోపాలస్వామిగారికి, గాజిచర్ల రామమూర్తిగారి పుత్రిక చి. సౌ. సరస్వతికి ఈ 15 న రాజమండ్రిలో వివాహం జరిగింది.

ఉత్తర విశాఖ క్లాసుం

నూలు వడకించుట మంచిది

దేశభక్తుని సూచన

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఇట్లు ప్రకటించుచున్నారు: ఉత్తరవిశాఖలో కరువు యింకను కొనసాగుట విచారకరము.

ప్రభుత్వంవారు కొన్ని కరువుకాంపులు తెరచిరి. అచట తింటిపెట్టినవారిచే రాళ్లు కొట్టించి కూలి యిస్తున్నారు. ఈ పని నా అందరికి యివ్వలేరు. కనుక ఆ జిల్లాలో పొలముల సాగునకు జలాధారములు మరమ్మత్తుపని యీ కూలివారిచేత చేయించిన బాగుండును.

ఆప్రాంతాల జాలరులస్థితి చాల దుస్తరముగ నున్నదని ప్రభుత్వంవారు గుర్తించాలి. తీరప్రాంతాలవారి సంఖ్య దేయుక్కువ. పలులుపోయి, నూలులేక వారు వృత్తిదప్పి మాడుచున్నారు. యుద్ధపరిస్థితులవల్ల నూలు దొరకుటలేదు. ప్రభుత్వంవారు వారికి నూలుసప్లయి చేయాలి. గుడ్డలులేని యీ రోజులలో ఆప్రాంతాలందు స్త్రీలచే నూలు పడికించిన చాల లాభదాయకంగా నుండును.

ఆహారపదార్థాలు చాలకున్నవి. కనుక జిల్లాలో అన్నిగ్రామాలందుగూడ రేషనింగు అమలుజరపాలి.

జనసంఖ్యలో ⅓ వంతు మలేరియాతో బాధపడుచున్నారు. ప్రభుత్వంవారు చేరో వైద్యసహాయం చేస్తున్నారు. కాని, అది చాలదు. సర్వెంట్సు ఆఫ్ ఇండియా సంఘంవారు, ఆంధ్ర మెడికలు అసోసియేషనువారు శ్రద్ధతో పని చేయుచున్నారు. కాని వారికి గనసహాయం యుక్కువ కావలసియున్నది. ప్రభుత్వంవారు తగిన ధనసహాయంచేసి, ఈరోగాన్ని రూపుమాపాలి.

ఇంకోవిషయంలో ప్రభుత్వంవారు సహాయం చేయవలసియున్నవి. ఇంతకరువులోనూ గూడా ఆ ప్రాంతాల కల్లు దుకాణాలు విరివిగ వ్యాపారం చేస్తున్నవి. పేద కార్మికులు గడించినకొద్దిపాటియు, యీ ఆకస్మిక తప్పెందుకోలేక, వృథా చేసుకొంటున్నారు. ప్రభుత్వంవారు యీ దుకాణాలు వెంటనే మూసేస్తారని ఆశిస్తున్నాను. సమీపమానవోద్యోగం కల్గి ప్రభుత్వంవారు ఈ దుస్థితిని తొలగించాలి.

విశాఖ కరువునిధి

నుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసువారు రు 51 లు విశాఖజిల్లా కరువునిధికి పంపించారు.

కే" శే" వేదుల సూర్యనారాయణశాస్త్రి

శ్రీ వేదుల సూర్యనారాయణ శాస్త్రిగారు ఈ 16 న పిఠాపురంలో మరణించారు. వీరు వ్యాకరణ, మీమాంసా శాస్త్రపండితులు. మహామహోపాధ్యాయులైన తాతా సుబ్బారాయశాస్త్రిగారి శిష్యులు. పిఠాపురం సంస్థానంలో 35 సం॥ల నుండి పండితులుగా ఉంటున్నారు. వీరివయస్సు 70 సం॥లు అని పెద్దాపల్ల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్రాస్తున్నారు.

* * *

బందరులోని సుప్రసిద్ధులైన వకీలు కిలాంటి సూర్యప్రకాశరావుగారు ఈ 14 న బెజవాడలో వడదెబ్బ తగిలి మరణించారు.

పలువోలు శేషకవి (బందరు హిందూ కాలేజీలో పెద్దపరదు)గారు బందరులో మరణించారు.

సభలు

తిరువూరుతాలూకా హిందూమహాసభ కేంద్రసంఘ సమావేశం గొల్లమందలలో ఈ 25 న ఈచంపాటి వెంకటరంగాచార్యులుగారి అధ్యక్షతను జరుగనుండి.

* * *

జూలైలో బొబ్బిలితాలూకాలో జరగబోయే విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ మహాసభ స్థలమూ తేదీ నిర్ణయించేందుకు జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈ 20 న బొబ్బిలిలో జరుగనుండి.

* * *

నుజివీడుతాలూకా కాంగ్రెసు సమితి సర్వసభ్య సమావేశం ఈ 25 న నుజివీడులో జరుగనుండి.

* * *

నుంటూరుజిల్లా చీరాల పౌరశ్రామికుల 5 వ మహాసభను చీరాలలో జరపటానికి జి. శేషయ్యగారు అధ్యక్షుడుగా ఆరికాటు పానకాలు, దాసరి సుబ్రహ్మణ్యంగార్లు కార్యదర్శులుగా ఆహ్వానసంఘం ఏర్పాటు అయింది.

* *

కడపజిల్లాకాంగ్రెస్ అసెంబ్లీ సర్వసభ్య సమావేశం ఈ 23 న ప్రొద్దుటూరులో జరుగనుండి. అదేరోజున వర్కింగ్ కమిటీ మీటింగు కూడా జరుగనుండి.

మశూచి

తిరుత్తణి ఊరిలోను తాలూకా గ్రామాలలోను మశూచి ప్రబలి ఉన్నది.

కస్తూరిబా నిధి

సీతానగరంలో ప్రథమ శిక్షణ తరగతి

జిల్లాసంఘ సభలు

శ్రీమతి జి. దుర్గబాయిగారు, కస్తూరిబా నిధి ఆంధ్రరాష్ట్ర సంఘ కార్యదర్శి, యిట్లు వ్రాయుచున్నారు:—

ప్రధాన కార్యదర్శియగు శ్రీమతి మృదులబేన, ఆశాదేవిగార్లతో సంప్రదించిన ఫలితంగా, సీతానగరంలో (తూర్పు గోదావరి) సెప్టెంబరు మాసమందు దేశసేవిక శిక్షణ శిబిరం ప్రారంభింప నిశ్చయించితిమి. సుమారు 50 మంది స్త్రీలు మూడు నెలలు బేసికశిక్షణకై చేర్చుకొనబడుదురు. అందు 25 గురు తరువాతి నర్సింగు శిక్షణకై బొబ్బిలి సంస్థానం గోషా ఆస్పత్రికి పంపబడుదురు. మిగిలినవారు బేసికు విద్యాబోధకులుగ శిక్షణ యొసంగబడుదురు. కనుక కేంద్ర సంఘంవారు ఆంధ్రరాష్ట్రమున స్థాపించబోవు ప్రసూతి వైద్యశాలలు, బేసికు పాఠశాలలు అనాథ శరణాలయాలలో పనిచేయుటకు 50 మంది సుశిక్షితస్త్రీలు తయారుదురు,

జిల్లా సంఘములు నెల్లూరులో 17, గుడివాడలో 20 గుంటూరులో 21, ఏలూరులో 22, విజయనగరంలో 22, రాజమండ్రిలో 27 తేదీందు జరుగును. శిక్షణ శిబిరాలు, నూతనసంస్థల స్థాపనగూర్చి ఆయాచోట్ల యిందు చేరదగిన స్త్రీలతో నాలో సంప్రదింపవచ్చును. దేశసేవ చేయదలచిన వారు, కస్తూరిబా సంస్థలందు పాల్గొనదలచినవారు ఆయాచోట్లకు రాగోరెదను.

ఆంధ్రరాష్ట్ర సంఘం గుంటూరులో 20 తేదీన స్త్రీ బులను పాంబయూర్తిగారి అధ్యక్షతను జరుగును.

వినయాశ్రమానికి విరాళం

శ్రీ మాధవపెద్ది కాళిదాసు (బాస్టల్ న్యాయవారులు)గారు సాలీనా రూ500లు నికరాదాయం వచ్చే ఆస్తిని వినయాశ్రమానికి వాగ్దానం చేశారని వినయాశ్రమంనుంచి పూడి పెద్ది సుబ్బారావుగారు వ్రాస్తున్నారు.

చిలుకూరుశిబిరం

గుంటూరుజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ వారు చిలుకూరులో నడుపుతూన్న నిర్మాణకార్యక్రమ శిక్షణ శిబిరంలో ఈ 6 న నన్నపనేని వెంకట్రావుగారి అధ్యక్షతను స్మారకోత్సవసభ జరిగింది. నిర్మాణకార్యక్రమములో పాల్గొని కాంగ్రెసుకు బలము చేకూర్చుమని విద్యార్థులకు అధ్యక్షులు ఉద్బోధించారు.

సాయిసమాజం

తెనాలి సాయి భక్తసమాజం ప్రెసిడెంటు డా॥ డి. వి. రమణమ్మగారు ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు.

తెనాలిలో శ్రీ సాయి భక్తసమాజం తరపున నిర్మాణానికి సాయి భక్తులందరూ సహాయంచేయ గోరుచున్నాము. ఈ కట్టడాలు పూర్తికావడానికి సుమారు 6 వేలు కావలసివుంటుంది. ఈనెల 20న శ్రీ సాయి ప్రతిష్ఠ సవరు సుందరంలో జరుగుకుంది.

ఏలూరు కాంగ్రెసు వ్యవహారాలు

ఏలూరు, జూను 15: పట్టణకాంగ్రెస్ ఎసెంబ్లీ అధ్యక్షుడు బుద్ధి రాజురాజ భూషణరావుగారు రాజీనామా నిచ్చినవైనం చర్చించటానికి ఎసెంబ్లీ సర్వసభ్య సమావేశం మొన్న సాయంత్రం సమితి కార్యాలయంలో మాగంటి బాపినీడుగారి అధ్యక్షతను జరిగింది.

రాజభూషణరావుగారు కాంగ్రెసు విభాగం విమర్శిస్తూ అమాన్య ఒక ఆంగ్ల దినపత్రికలో వ్యాసంవ్రాయగా అది కాంగ్రెసు వారులపై అపోహలకు కారణమగుచున్నట్లు కొందరి మిత్రులు వారికి తెలిపినట్ల. తమకు అట్టిభావాలు ఎంతమాత్రం లేవని, రచనాలోపంవల్ల కాంగ్రెసు మిత్రులకు మనస్తాపం కలిగించినందుకు పశ్చాత్తాపిస్తూ రాజీనామా ఇచ్చినట్లును రాజభూషణరావుగారు వ్రాసిన లేఖ చదివి ఎసెంబ్లీవారు వారి రాజీనామా అంగీకరించి వారిస్థానే వీరమాచనేని వెంకట నారాయణగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఏలూరు కాలేజి ప్రిన్సిపాల్

ఏలూరు, జూన్ 16: సర్ సి. ఆర్. రెడ్డి మునిసిపల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పిఠాపురం సుబ్రహ్మణ్యంగారు నేడు పదవి స్వీకరించారు. ఇతర అధ్యాపకుల నియామకం పూర్తయినది.

మ్యునిసిపల్ ఉపాధ్యక్ష ఎన్నిక

కాకినాడ, జూన్ 15: పురపాలక సంఘం నిన్నసాయంత్రం చైర్మన్ శ్రీ పాదరామయ్యగారి అధ్యక్షతను సమావేశమైనది. ఉపాధ్యక్ష ఎన్నికకు జనాబా రుస్తుంజీ సాహెబుగారు, చిట్టూరి రంగయ్యగారు పాల్గొన్నారు. ఎన్నికలో చెరి పదిఓట్లు వచ్చినవి. లాటరీలో రంగయ్యగారి పేరురాగావారు ఉపాధ్యక్షుడుగా ఎన్నిక అయినట్లు చైర్మన్ వెల్లడించారు.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అవి తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

మంచి లాభాలు

రెడీ, ఫార్వార్డుమాది, పెండింగారం, వాటాలు మొదలైనవ్యాపారంలో మంచి లాభాలు సంపాదించటానికి నిపుణుల సలహా అవసరము. ఈ విషయములలో మాతో సంప్రదించుడు.

RAMNARAYAN PODDAR & CO.,
Karim Chambers, Hamam St.,
Fort, Bombay.
Tel : "Ramlaxmi."
Phone : 31554, 34248.

ఉచితము!

1945-46 కాలండర్

మరియు 1945 ఇండియా మాడల్ పేనాలను, ప్లాండర్డు న్యూగోల్డు వగలపటములుగల క్యాటలాగును ఉచితముగ నీయబడును. తక్కువ ధరీదు కమ్ము సౌకర్యము రద్దగుటకు పూర్వమే వ్రాయువారికి 4 నూతన చేతిముద్రగులును, బొంబయి పౌస్తకపు ఉంగరములు రెండును, ఒక జత అంటుబోగులు ఒక లాకట్టును గల సాంపిల్ పెట్ ఒకటి పంపబడును.

KARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)


శాంతి చేకూరటమే అవశిష్టము. తనిఖీకరమయిన, బలమిచ్చు పీక్ తిరిగి వచ్చును. ఏండ్ల తరబడి చూస్తూన్న, బిటాబిట్ క్రిస్పు తదితర అభిమానపాత్రమైన పదార్థము వచ్చును.

అబ్బురు ఇంటర్నేషనల్ క్రీన్ బిస్కట్లు మీకు డెజర్టు బ్రెడ్, గ్లాక్సో, ఫ్లాలన్నీ గూడ

PEEK FREAN English BISCUITS

పరిశుద్ధ వస్తువుల ప్రమాణములు

అపరిశుద్ధమైన ముడిపదార్థములతో తయారుచెయ్యబడిన వస్తువులవలన, అనారోగ్యకరమగు పరిస్థితులలో తయారుచెయ్యబడిన వస్తువులవలన, ఘోరమైన ప్రమాదములు జరగగలవు. ముఖ్యంగా ఆహార పదార్థములలో, మందులలో, కాస్మెటిక్స్ (ఫేస్‌పౌడర్, స్నో మొదలైనవి)లలో ఈ ప్రమాదములుగలవు. అందుచేత ప్రజలు ఇటువంటి విషయములలో జాగ్రత్త పడాలి.

అనేక దేశాలలో పరిశుద్ధమైనఆహారాల మందుల చట్టం వుంది. దీనివల్ల ప్రజలకు రక్షణకలుగుతూన్నది. ఆదేశాలలో చట్టాన్ని తీవ్రంగా అమలుజరుపుతారు. ఇటువంటి చట్టమేమీ ఇండియాలో లేదు. అయితేనేమి, ఇతర దేశంలో వున్నట్టు ఈ విషయంగా ప్రజాక్షేమ చట్టం యేదీ లేదు. ప్రజలు ఏ వస్తువులనైతే కొంటారో ఆ వస్తు నిర్మాతల నమ్మకంపై ఆధారపడాలి.

ప్రజలకు మేము చెయ్యవలసిన విధిగురించి మాకు ఎల్లప్పుడు తెలుసు. స్మిత్ స్టానిస్ట్రీట్ అని పేరుగల ప్రతివస్తువును తయారుచెయ్యడంలో ప్రమాణము లైన పరిశుద్ధ వస్తువులు ఉపయోగించబడుతాయని మేము సగర్వంగా చెప్పుకుంటాము. ప్రపంచమంతటికీ పరిశుద్ధమైన ముడి పదార్థములను వాడగలదని ఖ్యాతిచెందిన ఏ దేశంలోని సరుకులతోనయినా స్టానిస్ట్రీట్ వారి పరిశుద్ధ వస్తువులు తులతూగగలవు. ఆ దేశం వారు అనుసరించు పద్ధతులతోగాని, తయారుచేసే పరిస్థితులతోగాని ఇవి సమానంగా వున్నవి.

స్టానిస్ట్రీట్

ఈ క్రింది వస్తు నిర్మాతలు :

బ్రూసిన్ - కాసిన్ సిమెంటు - డిస్‌ఇన్‌ఫెక్టెంట్స్
కాఫీన్ - సర్జికేటస్ (ఆపరేటిక్) వస్తువులు - ఇంజెక్షన్స్
లార్విసైడ్స్ - కష్టనివారణ మందులు - లూబ్రికెంట్స్
లిక్విడ్ ఎక్స్‌ట్రాక్ట్స్ - సువాసన వస్తువులు - శాశ్వతంగా
ఉంగరాల జుట్టునిచ్చేవి - సాబ్యూషన్ స్టెయిన్‌లు - స్పిరిట్యుయస్
ప్రెపరేషనులు - స్ట్రిక్‌నైన్ - సిరప్‌లు - టేబ్‌లెట్‌లు
టింక్చర్లు - టాయిలెట్ వస్తువులు

SSK 115 TG

స్మిత్ స్టానిస్ట్రీట్ అండ్ కంపెనీ, లిమిటెడ్, హారిప్రకటన
కలకత్తా బొంబాయి మద్రాసు కరాచి లక్నో అమృతసర్

ఏకగ్రీవముగా ఆమోదింపబడినది

స్వస్తిక్ కోస్టరాయిల్ పరిమళ

SWASTIK

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్., బొంబాయి 15.

NAS

సేల్సు డిపో: 158 బి, బ్రాడ్వే, జి. టి., మదరాసు.

వైసెన్సుగల వైద్యులు మానవ సేవకొరకు

ఈ ఘోర ప్రపంచ సంగ్రామము ఇప్పుడు అంతిమదశను సమీపించుచున్నదీ! జపానుపై విజయము సాధించుటలో విధిగా అనేక మందికి గాయములు తగులును వైద్య వృత్తిలో యున్నవారు చెయ్యగల సహాయము, చూపగల పానుభూతి. ఈ గాయపడువారికి అవసరము సైనిక శాఖలలోని అనేక వందలమంది వైద్యులు వారికి సేవ చేయుచు, మిక్కిలి అనుభవమును సంపాదించుచున్నారు. తిరిగి శాంతి వచ్చిన తరువాత వారు ప్రజాసేవ చేయుటకు ఈ అనుభవమువలన వారికి మరింత నైపుణ్యము లభించును. మీరు భారత సైనిక వైద్య దళములో చేరుటకు ఇప్పుడే త్వరపడవలెను.

అర్హతలు దరఖాస్తుదారులు మిలిటరీ విధివి నెరవేర్చు సామర్థ్యముగలిగి, 45 సంవత్సరములకు లోపుగా వయస్సు కలిగి యుండవలెను. వారు ఎల్ సి పి. ఎస్. డిగ్రీగాని, ఎల్ ఎస్. ఎమ్. ఎస్. డిగ్రీగాని, ఎల్. ఎమ్. ఎఫ్. డిగ్రీగాని, ఎల్. ఎమ్ పి. డిగ్రీగాని, లేదా వీటిలో ధ్రువీకరణయివ సమానమగు డిగ్రీగాని కలిగి యుండవలెను

ఉద్యోగపు షరతులు.

"ఎ" క్లాసు ఉద్యోగము ఇందులోని వైద్యులు అన్నిచోట్లనూ పని చెయ్యవలసి యును విదేశములందు వైద్యులుగా పని చేయ అనుభవము సంపాదించుటకు వీరు కలది ప్రమోషనును సంపాదించుటకు ఉత్తమ అవకాశములు కలవు. నెలకు రు. 400 లతో సెకండ్ లెఫ్టనెంట్‌గా చేరి. నెలకు రు 1300 ల జీతము యివ్వబడు లెఫ్టనెంట్ కర్నల్ వరకు ప్రమోషను పొందుటకు అవకాశమున్నది

"బి" క్లాసు ఉద్యోగము. ఇందులోని వైద్యులు ఇండియా సరి హద్దుల లోపలనే పని చేయుదురు. ఈ క్లాసులో పెద్ద ప్రమోషను కెప్టెన్. నెలకు రు. 250 లతో సెకండ్ లెఫ్టనెంట్‌గా చేరి. నెలకు రు 550 లతో కెప్టెన్ వరకు ప్రమోషను పొందవచ్చును.

రెండు క్లాసులకు అలవెన్సులు.

స్పెషలిస్టుల జీతము: స్పెషలిస్టుగా విధి నిర్వహించువారు వైద్యులకు జీతముపై నెలకు రు. 100 అదనముగా యివ్వబడును. కొన్ని ప్రత్యేక ఉద్యోగములలో నియమించబడు వారికి జీతముపై నెలకు రు. 30 లు మొదలు రు. 240 వరకు వుండును.

డిటాచ్‌డ్ అలవెన్సు: మొదట ఉద్యోగములో చేరినప్పుడు రు. 733 లు.

అడ్వాన్సు జీతము: మొదట ఉద్యోగములో చేరినప్పుడు రు. 300 లు వరకు యివ్వబడును.

గ్రాట్యుయిటీ: సగటున ఒక నెల జీతము ప్రతి సంవత్సరము అదనముగా యివ్వబడును. ఇది యంతయు వైద్య దళమునుండి వెళ్ళి పోవునప్పుడు యివ్వబడును. అవయవ నష్టము, కుటుంబము, విత్తంపుల పెన్షనులు, పిల్లలకు విద్య నిమిత్తము అలవెన్సులు మొదలగునవి నిబంధనల ననుసరించి యివ్వబడును. పెదరేషను అలవెన్సు. ప్రయాణముల అలవెన్సులు, నెలవు కన్వెషనులు భారత కాలపు సైన్యములోని ఇతర సైనికోద్యోగులకు యిచ్చినటులే యివ్వబడును.

లాండ్రీడు వైద్యశాఖవారి యొద్దనుండి (నర్సింగ్ జనరల్, లేక. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ హాస్పిటల్స్) గాని. ఆఫీసర్స్ కమాండింగ్. ఇండియన్ మిలిటరీ హాస్పిటల్స్ వద్ద నుండిగాని. డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్, ఇ హెచ్ క్యు., న్యూ ఢిల్లీ వద్దనుండిగాని, డైరెక్టర్ జనరల్, ఇండియన్ మెడికల్ సర్వీస్. న్యూ ఢిల్లీ వద్దనుండిగాని వివరములు పొందవచ్చును.

Indian Army Medical Corps

4AA 18 '45

నాయకుల విడుదల

ప్రజల సంతసం

చీరాల, జూన్ 16: వేలాది ప్రజల హర్షధ్వనుల మధ్య నాయకులు విడుదలైన వార్తలను అనంతరమున జనసమూహం విన్న సాయంత్రం యిక్కడ లేకపోయారు. కాంగ్రెసు నాయకులు విడుదలైనందుకు ఆనందం తెలిపి యితర కాంగ్రెసు వారులు మూడా త్వరలోనే విడుదలగుదురనే ఆశయం కల్గజేసిన బహిరంగ సభలో తీర్మానం గావింపబడెను. ఈసభకు శ్రీపట్టాభి రాములుగారు అధ్యక్షత వహించారు. స్వ. వి.

నారాయణపురం

కాంగ్రెసు కార్యసంఘ సభ్యులను విడిచివేసిన వార్త తెలిసి గ్రామవాసులు 16 సాయంత్రం కొత్తూరు గాంధీతిల పటాలను మేళతాళాలతో ఊరేగించి సభ చేశారు.

పచ్చల తాడిపర్రు

నాయకుల విడుదలకు సంతోషపడుచు (బాపట్ల తాలూకా) యీ గ్రామవాసులు సభచేశారు. శ్రీవాపిలాల గోపాలకృష్ణయ్యగారు ఉపన్యసించారు.

సత్తెనపల్లి

నాయకుల విడుదల సందర్భములో తాలూకా కాంగ్రెసు సమితివారు ప్రభల రాధాకృష్ణయ్యగారి అధ్యక్షతన 15 తేదీన సభచేశారు. దర్భపూరి వీరయ్య, ఉప్పుతూరి వేంకటేశ్వర్లు మున్నగువారు ఉపన్యసించారు.

రేపల్లె

నాయకుల విడుదలను పురస్కరించుకొని కె. కృష్ణమూర్తిగారి అధ్యక్షతను సభ జరిగింది. కె. వి. సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించారు.

భీమవరం

నాయకుల విడుదల వార్త అలరింతాలూకా నగర కాంగ్రెసు సమితులవారు 15 తేదీ సాయంత్రం అయ్యగారి సుబ్బారాయుడుగారి అధ్యక్షతన సభచేశారు. గోకరాజు శ్రీరామరాజు, నంబూరి సుబ్బరాజుగార్లు ఉపన్యసించారు.

శేకూరు

అడుసుమిల్లి బాల కోటీశ్వరరావుగారి అధ్యక్షతను సభజరిగింది. కంచర్లపాలెం గోపాలరావుగారు మాట్లాడారు.

పొన్నెకల్లు

గ్రామకాంగ్రెసు సమితివారు నాయకుల చిత్రపటాలతో ఊరేగింపు చేశారు.

కంకిపాడు

ఈ 16న పెద్ద ఊరేగింపు చేశారు. కత్తెరాజు రావుగారి అధ్యక్షతను సభజరిగింది. మద్దగారి పున్నయ్యగారు మాట్లాడారు.

గూడవల్లి

ఘంటా ప్రకాశరావుగారి అధ్యక్షతన ఈ 16న సభజరిగింది. వాసిరెడ్డి బాపయ్య, ఘంటా సీతారామయ్యగార్లుమాట్లాడారు.

మండేవారిపాలెం

ఈ 15న రాత్రి జరిగినసభలో శ్రీ పండే పిచ్చయ్యగారు మాట్లాడారు

బాపట్ల

పట్టణకాంగ్రెసు ఎసెంబ్లీ యువజన కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్‌లవారు పిల్లుట్ల హనుమంతరావుగారి అధ్యక్షతన ఈ 15న సభచేశారు. మాధవపెద్ది కాళిదాసు, మాధవపెద్ది రామకృష్ణ, బూదరాజు లక్ష్మీనారాయణప్రసాదు, సేతిక్రిష్ణమూర్తిగార్లు మాట్లాడారు.

వేదాంతం హనుమదేవరావుగారి అధ్యక్షతను ఈ 15న మరొక సభ జరిగింది.

విశాఖపట్నం

శ్రీపోతిన సన్యాసిరావుగారి అధ్యక్షతను ఈ 16న సభజరిగింది. బొన్నలగడ్డ రామలింగయ్యగారు మాట్లాడారు.

తేలప్రోలు

తేలప్రోలులో శేషగల విశ్వనాథంగారి అధ్యక్షతన ఈ 16న సభజరిగింది. సుంకర్మల నాగభూషణంగారు కాంగ్రెసు రయిసెంట్లీ నాయకుల కార్యక్రమాన్ని ఖండించారు.

ఆంధ్రకోశ వ్యాకరణాలు

అవనిగడ్డ, జూలై 11: కవితాసమితి వారు శారదా గ్రంథాలయ భవనంలో బొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సభచేశారు. నూరేపల్లి రామచంద్రశాస్త్రిగారు తాము రచిస్తున్న సమగ్రాంధ్ర నిఘంటువును గురించి, వ్యాకరణమును గురించి విపులముగా తెలియజేశారు.

సానుభూతి

కడప, జూన్ 13: ఘనమిత నఘనా బ్యాంకు డైరెక్టర్లు 10 తేదీ సాయంత్రం సమావేశమై బ్యాంకు ప్రెసిడెంటు, కోశాధికారియగు శ్రీ రామసుబ్బారెడ్డిగారి వ్యక్తికి చింతిస్తూ వారికుటుంబమునకు సానుభూతి తెలిపినారు.

కడప న్యాయవాదిసంఘం, సహకార సంఘములవారు శ్రీ రామసుబ్బారెడ్డి వ్యక్తికి తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ సానుభూతిని తెలిపినారు.

ఆంధ్రరత్న వర్ధంతి

చీరాలలో ఉత్సవం

చీరాల, జూలై 14: ఆంధ్రరత్న పసాలయంవారు నిన్న ఆంధ్రరత్న 17వ వర్ధంతిచేశారు. సుమ్మకిదల వెంకటసుబ్బారావు, జీబు వెంకయ్య నాయుడు. బి. ఎల్. శాస్త్రి మొదలయినవారు బెజవాడ నుంచి వచ్చారు. జనాబ్ గౌస్‌బేగ్ సాహెబ్‌గారి అధ్యక్షతను సభజరిగింది. సుంటి పాపయ్యగారు, కడలి జగన్నాథరావుగార్లు మొదలయినవారు, ఉపన్యసించారు.

శ్రీముద్రాంధ్ర విద్యాపీఠ గోష్ఠి కార్యనిర్వాహకవర్గసభ్య శ్రీ సుమ్మకిదల వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. వచ్చే సంవత్సరంలోగా రామనగరు, ఆంధ్రరత్న స్మారకమూ ఏర్పడాలి. వీటికి గాను చీరాల పేరాల పౌరులు 25 వేలు వసూలుచేసి నాపై ఇస్తే-, ఆంధ్రదేశంలో నేను మరి ఒకలక్ష వసూలుచేసి రెంటినీ పనికి ప్రారంభిస్తాను. అని చెల్లించారు.

డాక్టరు పొట్లూరి సుబ్బారావుగారు, 'రామమందిరం' ఏర్పాటు చేస్తామనీ, అందులో 200 మంది చేరి పుస్తకాలవల్ల గ్రామస్థులకు సేవచేయాలనీ దీనికి జెజవాడలో రసవత్తరులు చేస్తామనీ అన్నారు. జీబు వెంకయ్యనాయుడుగారు (పుస్తకాల కమిటీ సభ్యులు) రామమందిరవారిని పుస్తకాలపరమ్మని ఆహ్వానించారు.

దుగుమనుమల్లి లక్ష్మీనరసింహారావుగారు మాట్లాడారు. యనమంద్ర వెంకటప్పయ్య సంగులుగారు గోష్ఠివారు రామనగరులో ఏర్పాటుచేయదలచుకొన్న గురుకులవాసంలో ఆంధ్రరత్నానికి ప్రియమైన సంగీత సాహిత్యసంగం ఏర్పాటు చేసి ప్రచారంచెయ్యాలన్నారు.

ప్రకాశరావు పట్టాభిరాములు గుప్తగారు ఇల్లా చెప్పారు: ఆంధ్రరత్న ఆశయాలు ఇంతవరకూ నెరవేరకపోటానికి చీరాల పేరాలవారిని ప్రతివారూ విమర్శిస్తున్నారు. మాయందు ఎంత బాధ్యతవుందో, ఆంధ్రులమీదా, ఆంధ్రనాయకులమీదా అంతే ఉంది. ఈ సమయంలో పనిచేసేవారిని నేను అనేక ఆంధ్రనాయకులతో సంప్రదించాను. ఒక్కటైనా ముందుకు పోలేదు. ఇవాళ గంభీరంగా ఉపన్యసించినవారు మళ్ళీ మనకు మళ్ళమైనా చూపరు. అట్టివారు లెలా అవుతారివి? చీరాలవారూ బయటి నాయకులూ పట్టుదలతో పనిచేస్తే ఆంధ్రరత్నం ఆశయాలు నెరవేరగలవు అన్నారు. వి. ఎల్. శాస్త్రిగారు-చీరాలవారు 25 వేలు యిస్తే, నా రొకలక్ష సమకూరుస్తామన్నారు. అంత కార్యశూరులు తాము ప్రత్యక్షంగా చెప్పి, చీరాలవారిని విరాళాలివ్వమంటే వీరు ఇవ్వగలరని గుప్తగారు చెప్పారు. పేరేటి వెంకటాద్రిగారు మాట్లాడుతూ, ఆంధ్రరత్నం స్మారకార్థం తాము గోపాలకృష్ణ నాట్యసంఘాలని పెంచామనీ, త్వరలో ఆంధ్రదేశంలో ప్రదర్శనాలు చేసి, వచ్చే ఆదాయాన్ని ఆంధ్రరత్ననిధికి సమర్పిస్తామనీ అన్నారు. అకురాతి రంగనాయకులు, సుంటి పాపయ్యగార్లు మున్నగువారు ఉపన్యసించారు.

బెజవాడ

సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను బెజవాడలో ఆంధ్రరత్న వర్ధంతి జరిగినది. మల్లెల శ్రీరామమూర్తి, బులుసు రామబొగారావు, డాక్టరు గోవిందరాజులు నాయుడు, డాక్టరు ఛెన్నేటి చలపతిరావు, చింతలపాటి వెంకట్రామయ్యగార్లు ఉపన్యసించారు. కృష్ణా పుస్తకాలలో శ్రీ శాంతి వేంకటరామమూర్తిగారి అధ్యక్షతను గోష్ఠి రజతోత్సవం జరపతీర్మానించారు.

కోడితాడిపర్రు

తెనాలి తాలూకా కోడితాడిపర్రు అగ్రహారంలో ఆంధ్రరత్న వర్ధంతి శేషాద్రి రామస్వామి చౌదరిగారి అధ్యక్షతను జరిగింది.

రేపల్లె

తాలూకా యువజన సంఘంవారు రేపల్లెలో కోర్నినరసింహశాస్త్రిగారి అధ్యక్షతను ఆంధ్రరత్న వర్ధంతి చేశారు. వడ్లపాటి నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్యచౌదరి - దీని భావనాబుద్ధి కొండూరి సూరిశాస్త్రిగార్లు ఉపన్యసించారు.

పల్లభావురం

పంగా రామలింగారెడ్డిగారి అధ్యక్షతను పల్లభావురంలో ఆంధ్రరత్న వర్ధంతి జరిగింది. ఆర్ల వెంకటసుబ్బారెడ్డి, సురికి పూడి రాధాకృష్ణమూర్తిగార్లు ఉపన్యసించారు.

జంషెడ్‌పూరు

నాగేశ్వర పుస్తక భాండాగారంవారు డాక్టర్ ఏ. ఎల్. ఎస్. సింహంగారి అధ్యక్షతను ఆంధ్రరత్న వర్ధంతి చేశారు. జి. జగన్నాథ రావుగారు సభను ప్రారంభించారు. ఓరుగంటి గోపాలం, కప్పగంతుల వెంకటప్పయ్య శాస్త్రి, వి. అప్పారావుగార్లు మాట్లాడారు.

మాచఖుండ్ ప్రాజెక్టు:

విశ్వనాథదాసుగారి ప్రకటన

కటకం, జూలై 17: ఒరిస్సా మంత్రి ప్రధానియగు విశ్వనాథదాసుగారు కోరాపుట్ జిల్లాలో పర్యటనం చేసి కటకమును చేరిన తర్వాత నేడు దయ్యము యిలా చెప్పారు:—

మాచఖుండు ప్రాజెక్టుపై మద్రాసు ఒరిస్సారాష్ట్ర ప్రభుత్వములు బాయింటుగా సమానభాగస్వామ్యంలో నిర్వహించవలసియున్నది. నేను కొందరు మిత్రులతో కూడా దోడుగా జలపాతములు సందర్శించాను. మాచఖుండు వద్దయున్నదో దు మా జలపాతము మన ఒరిస్సారాష్ట్ర సరిహద్దులలోనే ఉన్నాయి ఇది మా మనోభిప్రాయం కాదు. ఈ విషయమును గురించి చేసిన తీర్మానాలు ఆధారప్రమాణాలుగా ఉన్నాయి. కాబట్టి యీ జలపాతం ఏ రాష్ట్ర సరిహద్దులలో ఉన్నదనే అంశము అవసరమైన చర్చ, ఇక్కడ జలపాత విద్యుచ్ఛక్తి యంత్రములను ప్రతిష్ఠించవలెనంటే అది యీ రెండు రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో జరుగవలసినదిగాని ఎవరో ఒకరివల్ల జరిగేదికాదు. అది నీ గాక ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని వినియోగించు విషయం కూడా, ఉభయరాష్ట్రములు బాయింటుగా వినియోగించుకోవాలి మాచఖుండు నది ఒరిస్సారాష్ట్రంలోనే చేరియున్నప్పటికీ, ఈ నదీజలములు ఎక్కువ నిల్వచేసి వలెనో ఆ జలాశయ ప్రాంతము మద్రాసు రాష్ట్రంలోను ఒరిస్సా రాష్ట్రంలోను చేరివై ఉండగలదు. రెండురాష్ట్రములలో చేరిన యీ ప్రాంతమంతయును జయపూరు మహారాజాగారికి చెందియున్నది. ఈ ప్రాజెక్టు నిర్మాణమునకు పూనుకొనే అధికారవర్గమునకు ఆ ప్రాంతము నిచ్చివేయుటకు జయపూరు మహారాజాగారు సమ్మతించారు. ఎప్పుడు కావాలనంటే అప్పుడు యీ ప్రదేశమును ఒరిస్సాగవర్నమెంటుకు అంకుకారక్రై ఇస్తానని లిఖితంగా వ్రాసియిచ్చారు. 1939 సం॥లో జయపురంలో జరిగినసభయందు మద్రాస ప్రభుత్వమువారిని ఒరిస్సా ప్రభుత్వముల ప్రతినిధులు యీ ప్రాజెక్టులో మహారాజాగారిని కూడా భాగస్థులుగా చేయుటకు సమ్మతించారు. ఈ భూమిని వారు యిచ్చివేయుటమాత్రమే అటుపై నిర్మింపవలసిన ప్రాజెక్టుకు కావలసిన సామగ్రులను కొన్నవారు సప్లయి చేసి వందుకున్నూ కిమ్మతుకట్టి, ఆ కిమ్మతుము తత్ఫలమున తగిన వాటాను యీ ప్రాజెక్టులో వారి కివ్వబడుటకు సమ్మతించారు. ఇట్టి ఏర్పాటు అందరికీ అంగీకారయోగ్యంగానే ఉంది. జయపూరు మహారాజాగారికి కూడా లాభకరంగా నే ఉంది కాబట్టి 1939 సంవత్సరంలో మేము నిర్ణయించిన ఏర్పాటు ప్రకారంగా సమాన భాగస్వామ్యంతో ఉభయ రాష్ట్రాలవారు యీ ప్రాజెక్టును పూనుకొని జయపూరు మహారాజాగారికి కూడా వాటా యిచ్చే పద్ధతిమీద పని సాగించుటకు మద్రాస ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వములు అంగీకరించవలెనని కోరుచున్నాను

శ్రీ వి. బిస్. శర్మకు 6 నెలల కఠినశిక్ష

రాజమండ్రి, జూలై 15: శ్రీ వి. ఎస్. శర్మ (ఎం. ఎస్. ఎం. కైవ్యే యూనియన్ ఆర్గనైజరు) గారు రాజమహేంద్రవరంగా ఉపన్యసించినందుకని ఈ ఫిబ్రవరి 19న చేశారక్షణ నిబంధనలక్రింద అరెస్టుచేయబడినారు. రాజమండ్రి సబ్ డివిజనలో మేజస్ట్రేటు వీరికి 6 నెలల కఠినశిక్షను ఈ 13న విధించారు.

రేపల్లె

తాలూకా యువజన సంఘంవారు రేపల్లెలో కోర్నినరసింహశాస్త్రిగారి అధ్యక్షతను ఆంధ్రరత్న వర్ధంతి చేశారు. వడ్లపాటి నాగేశ్వరరావు, యార్లగడ్డ కృష్ణయ్యచౌదరి - దీని భావనాబుద్ధి కొండూరి సూరిశాస్త్రిగార్లు ఉపన్యసించారు.

జంషెడ్‌పూరు

నాగేశ్వర పుస్తక భాండాగారంవారు డాక్టర్ ఏ. ఎల్. ఎస్. సింహంగారి అధ్యక్షతను ఆంధ్రరత్న వర్ధంతి చేశారు. జి. జగన్నాథ రావుగారు సభను ప్రారంభించారు. ఓరుగంటి గోపాలం, కప్పగంతుల వెంకటప్పయ్య శాస్త్రి, వి. అప్పారావుగార్లు మాట్లాడారు.



పదార్థము ప్రెసిడెన్సీకి కేవలం:
114, వైనియప్పనాయక్ వీధి. పి. టి. మదరాసు.

ది ఆంధ్ర ప్రావిన్షియల్

హోమ్యోపతిక్ మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్

గుడివాడ, కృష్ణాజిల్లా.

ప్రిన్సిపాల్:-డాక్టరు: యం. గురవరాజు, Post Graduate of Homeopathy (U. S. America).

ఈ కాలేజి 1945 ఆగస్టు 1-వ తేదీనుండి తెరవబడును. 6 సంవత్సరములు యితర కాలేజీలలో యొసగబడు సంపూర్ణశిక్షణ, యిచ్చుట నిపుణులగు ప్రొఫెసర్లచే. 2 సంవత్సరములలో పేర్పబడును. ఎస్. ఎస్. ఎల్. సి. యోగ్యతగలవారందరు దరఖాస్తు చేయవచ్చును. ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారములకు నాల్గణాలు తపాలబిళ్లలతో కాలేజి, రిజిస్ట్రారు వ్రాయవలయును.

డాక్టరు ఇ. రామగోపాలరావు
రిజిస్ట్రార్

Phone : 5078. Tele : "Strainers



సోలర్, స్టాండర్డు అండర్ సర్ డ్రైవు అయిల్ ఎక్స్‌పెల్లర్లను

మేము తయారుచేయుదుము

రకములలో శ్రేష్ఠమైనవి. ఖరీదులో చౌక.

ప్రతి రకము యొక్క పెల్లరుయొక్క విడిభాగములు సూచి కోరుడును.

THE PUNJAB OIL EXPELLER CO.
Brandreth Road, Lahore.

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను సేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అని వాడితే పోగవీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో



10 సిగరెట్లు 3 అ.

శ్రేష్ఠమైన రకము టొబ్, ఆధునిక మైన యంత్రములు, పొగాకును కలుపుటలో నిపుణులైనవారిప్రతిభ, పరిపక్వమైన ఆరోగ్యపద్ధతులలో తయారు, యివన్నీ కలిసి ప్యాసింగ్ షో సిగరెట్లు కాల్చేవారికి ఆనందం సంతృప్తి కలిగించుటకు కారణభూతి మవుచున్నవి.

P5/34



శాస్త్రసమ్మతమైన ఆర్జున

దంతముల మధ్య నుండే ప్రతి చిన్న సందులోకి వెళ్లి శుభ్రపరచ గల టూత్ బ్రష్ ఇదే. "అర్జున్" మార్కు గుర్తించండి.

దీర్ఘకాలము మన్నిక గల సహజమైన కుచ్చులతో చేయబడినది.

ఆర్జున్

టూత్ బ్రష్

సోల్ సెల్లింగ్ ఏజంట్స్: కలాపిస్టోర్స్, స్వదేశీ మార్కెటు, బొంబాయి. నెం. 2

ATB 1

కేరళ వాష్ వెల్

సబ్బుతో గుడ్డలు వుతుక్కొని ఆదాచేసుకోండి

వాష్ వెల్ ఏవిధంగా వుపయోగించి ఆదాచేస్తుందో చూడండి:

కొంచెం వాష్ వెల్‌తో గట్టిగా నురుగు పుష్కలంగా వస్తుంది. కొంచెం సబ్బు చాలును – అందుచేత సబ్బులో ఆదా అవుతుంది.

దానినురుగుతో ఉతికినగుడ్డలు చాలకాలం మన్నుతాయి – అందుచేత గుడ్డలలో ఆదా.

వాష్ వెల్ నురుగుతో గుడ్డలు శీఘ్రంగా నెల్లబడి శుభ్రంగా వుంటవి – ఈవిధంగా కాలంలో ఆదా అవుతుంది.

దానినురుగు గుడ్డల్లోవున్న మురికింతా సులభంగా లాగివేస్తుంది – అందుచేత కాయకష్టం తగ్గుతుంది.

వాష్ వెల్ సరసమైన ఖరీదులో దొరకు గుడ్డలసబ్బు–అందుచేత ఖరీదులో ఆదా అవుతుంది.

తయారు చేసింది.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.

K. S I. 4

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) గొప్ప మ్యూచువల్ లైఫ్ ఆఫీసు తరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన మరియు లాభకరమైన కమీషన్లు కావలెను.

వివరములకు

ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

చీఫ్ ఏజంట్లు,

బాంబే మ్యూచువల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

యస్ప్లనేడ్, మద్రాసు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ప్రకటన

1945 కృష్ణా పుష్కరం

1945-వ సంవత్సరం ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేలలో జరుగు పై పుష్కరసంవర్ధనము, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు, యుద్ధపరిస్థితుల వలన స్పెషల్ ట్రెయినులను వేయుటకు వీలుగావని తెలియజేయుటకు చింతించుచున్నారు. ఈ ఉత్సవ సందర్భంలో లైసెన్సుదారులు – వెండర్లు కూడా వుండవు.

అన్ని ట్రెయినులలో స్థలము పూర్తిగా నింపివేయు యుండును కావున యీ పుష్కరమునకు గాను టైళ్లలో ప్రయాణము చేయవలదని ప్రజలకు గట్టిగా హెచ్చరిక చేయబడుచున్నది.

మద్రాసు.
12-6-1945.

డి. ఒ. తామస్,
ఆక్టింగ్ చీఫ్ కమ్యూనియల్ మేనేజరు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ.

స్థాపితము 1918 హెడ్ఆఫీసు: పలమనేరు.

శాస్త్రోక్తముగా, తయారుకాబడి, గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు, దొరకును.

కేటలాగు సలహా ఉచితము

సర్వ హిందూ-ముస్లిం సమానప్రాతినిధ్యం

తీసివేయకపోతే కాంగ్రెస్ తోడ్పడదు

వైస్రాయ్‌కి గాంధీజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 19. సర్వ హిందువులకన్నా ముస్లిములకున్నూ సరిసమాన ప్రాతినిధ్యము తొలగించడానికి వీలులేని పక్షములో వైస్రాయి కార్యనిర్వాహక వర్గ నిర్మాణములో కాంగ్రెసుకు గాంధీమహాత్ముడు సలహా యిచ్చినాడు. ఈ సంగతి ఈరాట ప్రకటించిన తంతివల్ల విశదము అవుతూఉంది. సిమ్లా సభికులవల్లే వారు వేవల్ సూచనలను అంగీకరించడానికి దాని నిరాకరించడానికి శిగాపే స్వేచ్ఛ ఉంటుంది. గనుక కొంత వరకూ అసలు సంగతి స్పష్టము అవుతున్నదని గాంధీజీ వ్రాసినాడు. కాంగ్రెసు కార్యసంఘము వారికోరికకు లోబడి సిమ్లా జర్నలిస్టులని గాంధీజీ అనుకొంటున్నాడు. నాకు ఈ విషయములో గట్టి అభిప్రాయాలు ఉన్నందువల్ల నిస్సంకోచముగా సమావేశ ఆహ్వానాన్ని రద్దు చేయవచ్చునని గాంధీజీ వ్రాసినాడు. అందువల్ల "సమావేశానికి వచ్చేవారికి అసలు సంగతి స్పష్టముఅయిందని మీరు అంటున్నందుకు సంతోషము. జూన్ 21-వ తేదీన కాంగ్రెసు కార్యసంఘ సమావేశానంతరము మీ దగ్గిరనుంచి వర్తమానము వస్తుందని అనుకొంటున్నాను. అందరూ కలసివచ్చి సద్భావతతో ప్రవర్తిస్తేనే సభ జయప్రదము అవుతుందని మీరు కూడా అంగీకరిస్తారనుకొంటాను. మీరు సూచించినట్లు ఈ టెలిగ్రాములు ప్రకటించుకోదానికి ఉపయోగిస్తాను" అని వ్రాసినాడు.

హిందూ మహాసభ కార్యవర్గ సమావేశం

జూన్ 24-న పూనాలో

న్యూఢిల్లీ, జూన్ 17: హిందూమహాసభ కార్యవర్గ సమావేశం జూన్ 23-న పూనాలో జరుగుతుంది. వేవల్ పథకాన్ని గురించి చర్చిస్తారు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షత వహిస్తాడు.

పాకిస్తాన్ ప్రతికూల ఉద్యమ నాయకుని అరెస్టు

బందరు, జూన్ 17: పాకిస్థాన్ ప్రతికూలోద్యమ నాయకుడు ఎల్. జి. ధాసేను ఇవ్వాళ అరెస్టుచేశారు. ఆయనతోపాటు మరి 5 గురు లాలంటీర్లను కూడా అరెస్టు చేశారు.

ప్రథమశ్రేణిలో మరల చేరుటకు ఆహ్వానము

డా॥ పట్టాభికి శ్రీమతి సరోజినీనాయుడు తంతి

బందరు, జూన్ 16: 'మెక్కవోని ఉత్సాహశిఖియుతో ప్రథమశ్రేణినాయకులలో చేరి పోరాటము సాగించుటకు గాను మిత్రులు ఆహ్వానించుచున్నారు' అని బందరు నుండి విడుదలయిన డా॥ పట్టాభి సీతారామయ్యగారికి శ్రీమతి సరోజినీనాయుడుగారు తంతివార్త పంపిరి.

మూలస్థానం

రామచంద్రపురం తాలూకా మూలస్థానంలో ఈ 12 న అగ్నిప్రమాదం సంభవించి, 50 గీడపటంబాలకు నీళ్లేకుండా పోయింది. దాదాపు 2 లక్షలు ఆస్తి నష్టమైనదని అంచనా.

మెడ్యాల్డు విద్యార్థుల సభ

అనంతపురంజిల్లా మెడ్యాల్డు జాతుల మహాసభలు

జిల్లా మెడ్యాల్డు జాతుల ప్రథమ మహాసభలు ఈ 9, 10 లలో ఉరవకొండలో శ్రీ బి. అంజప్పగారి అధ్యక్షతన జరిగినవి. సందనాకు హరిశ్చంద్రుడుగారు సభను ప్రారంభించారు. అప్పరాశ్చెరువు చన్నప్ప, శ్రీమహీపతి, వెన్నంపల్లి వెంకటరావు, టి. మల్లయ్య, ఐ. సదాశివన్ గారు ప్రభృతులు మాట్లాడారు. బి. అంజప్పగారు అధ్యక్షులుగా, అప్పరాశ్చెరువు చన్నప్పగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు.

జిల్లా మెడ్యాల్డు జాతుల ప్రథమ విద్యార్థి మహాసభ ఈ 10 న ఉరవకొండలో టి. మల్లయ్యగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ మహీపతిగారు సభను ప్రారంభించారు. చిన్న బీ బయ్య, యం. హనుమన్నరప్పగార్లు మొదలైనవారు మాట్లాడారు. కళాశాల నిమ్నజాతుల విద్యార్థులకు ప్రభుత్వం హాస్టలు నిర్మించాలని తీర్మానించారు.

జూదర్లకు జరిమానా శిక్షలు

ఏలూరు, జూన్ 16: ఆరా తెలిసి పోలీస్ ఇన్‌స్పెక్టరు డి. సుబ్బారావుగారు నిన్న మధ్యాహ్నం పవరుపేటలోని ముసుసూరు గోవిందుఇల్లు సోదాచేసి 19 మంది జూదర్లను, రొక్కం 2417-15-6 పట్టుకున్నారు. స్టీమ్ వర్క్స్ సబ్ మేజస్ట్రేటు ముద్దాయిలకు వెంటనే విచారించి 16 మందికి మొత్తం రు 1175 జరిమానా వేశారు. వీరిలో గుంటూరు, కృష్ణా, కర్నూలు జిల్లాల ధనికులు కొందరున్నారు

ఉత్కళాంధ్రుల విద్య

చీరాల, జూన్ 14: "ఆంధ్రవిశ్వవిద్యాలయమున నుండి విడదీసిన బరంపురం, పర్లాకిమిడి కళాశాలలను తిరిగి ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేర్చాలి. అట్లా చేర్చని పక్షాన ఉత్కళాంధ్రులు ఉత్కళీయులని వర్గీకరించి విడిపోయి తమ విద్యావిషయంలో స్వశక్తిపై ఆధారపడాలి. ఈ విషయమై ఉత్కళాంధ్రులు చేస్తున్న కృషికి ఆంధ్రదేశీయులు చెన్నరాష్ట్ర ప్రభుత్వమూ తమ సహాయం చేయాలి. ఈ 13 న అని ఆంధ్ర విద్యాపీఠగోష్ఠి కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్రసాహిత్యము

తిరుత్తణి, జూన్ 15: బోర్డుహైస్కూలు సారస్వత సమాజంవారు నిన్న విద్వాన్ తాడూరి ఆత్మగంపల్లెగారి అధ్యక్షతన సభ చేశారు. తాపీ ధర్మారావుగారు ఆంధ్ర సాహిత్యము వాడు–నేడు అనే విషయమై ఉపన్యసిస్తూ నన్నయకు పూర్వముండిన యక్షగానాది వాఙ్మయము అడుగంటినదని వివరించారు. నన్నయతిక్కనాదుల కవిత్వంలో సామాన్యజన సులభమైన వస్తు విశేషము లేదన్నారు. నేటి కవితా కీచులను గూర్చి తెలిపారు.

గాలివాన

బందరు తెలవాడ రోడ్డు మసీదు లగాయతూ కనుమూరువరకూ ఈ 10 న విపరీతమైన గాలివాన వచ్చింది. పెద్దపెద్ద చెట్లు విరిగినవి. గంటసేపుకన్న చెట్టువిరిగి బాలుసారివీధిపడి అతను మృతి నొందినట్లు తెలుస్తున్నదని బందరునుంచి ముత్తేని శ్రీరంగాచారిగారు వ్రాస్తున్నారు.

సిమ్లా సమావేశం

బొంబాయివర్గాల ఉత్సాహం

ఫలప్రదం కాగలదని ఆశ

బొంబాయి, జూన్ 18: కాంగ్రెసు కార్యసంఘం జూన్ 21 న ఇక్కడ సమావేశం కాబోతున్నదని రాష్ట్రపతి అజాద్ ప్రకటించుటతో తిరిగి బొంబాయి రాజకీయరంగ ఘనమౌతున్నది.

1942 ఆగస్టులో అఖిలభారత కాంగ్రెసుసంస్థ బొంబాయిలోనే సమావేశమైనది, ఇక్కడనే కాంగ్రెసు నాయకులు ఎత్తివేయబడినారు. దేశమంతటా కాంగ్రెసుసంస్థ నిషిద్ధమైంది. తిరిగి ఇక్కడనే 34 నెలల అనంతరం కాంగ్రెసు కార్యసంఘం సమావేశ మేర్పడుతున్నది, కాన్నీ ఈసారి సంప్రదింపు పరిష్కారాలు కావించబోతున్నది.

గాంధీజీ బుధవారం ఉదయం ఇక్కడికి వస్తారు. మర్నాడు రాష్ట్రపతి అజాద్ వస్తారు. కాంగ్రెసు కార్యసంఘసభ యీసారి చరిత్ర ప్రధానపాత్రం వహిస్తున్నది. కృపలాని గారు సభ సన్నాహం చేస్తున్నారు.

గాంధీజీ వైస్రాయిని సిమ్లాలో కలుసుకొనవలసి యుండుగా నే కాంగ్రెసు కార్యసంఘం వారి సావధాన అభిప్రాయాలను ఆయన తెలుసుకో గలందులకు కాంగ్రెసు కార్యసంఘ సమావేశం వీలైనంత త్వరగా జరిపించవలెనని కాంగ్రెసు పెద్దలు ఎన్ని అవాంతరాలు, కష్టాలు ఉన్నా ఈ మూడు రోజులనుంచీ తిప్పలు పడ్డారు.

జూన్ 25 జరిగే సిమ్లా సభకు గాంధీజీ వెడుతారా అన్నది వైస్రాయి జవాబును, బట్టి ఉంటుంది. గాంధీజీ ఉత్తరం ప్రత్యేకంగా వార్తాహరు కొకడు నిన్న వైస్రాయి తీసుకు పోయాడు. అందులో గాంధీజీ ప్రస్తావించిన అంశాలకు వైస్రాయి వ్రాసే సమాధానాన్ని బట్టే కాక ఆదివారంనాటి వైస్రాయి గాంధీ సమావేశధోరణిని బట్టి కూడా (గాంధీజీ సిమ్లా గడ్డకు హాజరవటం) ఉంటుంది.

వైస్రాయికి గాంధీజీ పంపిన ఉత్తరం వల్ల ఢిల్లీ అధికారి వర్గాలలో మంచి అభిప్రాయమే ఏర్పడినట్లు ఈ సందర్భంలో తెలుస్తున్నది. ఈ వుత్తరంవల్ల వైస్రాయి, గాంధీజీ హృదయమిచ్చి మాటలాడుతో వచ్చునని నిన్న విన్పిస్తున్నారు.

మదరాసు రేడియో

జూన్ 21 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30, మ॥ 2-10 టి. ఆర్. రత్నవేలు మొదల్యారు (ఫిడేలు) మ॥ 1-0; సా॥ 6-30 కే. లక్ష్మి కే. సరస్వతి. మ॥ 2-30; రా॥ 10-0 పారుపల్లి సత్యనారాయణ. మ॥ 3 0; సా॥ 4-30 విజయ, టి. వరదాచార్యులు (వీణ) సా॥ 7-15 మంగళం రామమూర్తి. రా॥ 8-0 చాణక్య (తెలుగునాటకం) టి. రాఘవ (బ్లాక్) సి. పద్మావతిదేవి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7 0 యుద్ధవిమర్శ. (యస్. జి. ఆచార్య) సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 యస్. పి. కృష్ణభాగవతర్. సా॥ 6 0 యస్. పి. రంగస్వామి పిళ్లై. రా॥ 8-0 అండాళ్. రా॥ 10-0 కిర్తనలు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 19:

వేరుసెనగ: (531 పౌ॥ వా॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో ఆఫీసువెల 55-8-0 59 0 0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-8 చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) రు. 140 0 0 పెంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1-8 19-4 9 కొప్పరికాయలు (ఏలేశ్వరరకం) 1100-8 130-0-0 150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 190-0-0. చక్కెర: కాన్పూరు 52 6 0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 (విల్లరధర) 53 8 0 పైట్లు బంగారు తులం 79 4 0. పీచువెండి తులము 100-8 (రెడి) 138-0 0 తులం వెండి 1-8 1-7-0.

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూన్ 18:

వేరుసెనగలు కొలోమాండల్ పప్పు – ఇండియా. తూర్పుకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

	విన్నటిధర	నేటి ధర
	పౌ. 30-15-0	పౌ. 30-15-0

డిటో పశ్చిమకోస్తా నరుకు టన్ను 1 కి నామకం

	పౌ. 30-15-0	పౌ30 15-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూన్ 18

న్యూయార్కు దూది: జూలై 23 03, 23 03 అక్టోబరు 22.84 / 22.84 డిసెంబరు 22 80 / 22.80 జనవరి 22.77 / 22 77 మార్చి 22.75 / 22.75 మే 22.74 / 22 74 జూలై 22.53 / 22.55 అక్టోబరు 21.34 / 21.84 డిసెంబరు ... ...

మిడ్లింగ్ హాలరు	23 48
అక్టోబరు (గరిష్టధర)	22.84
(కనిష్ఠ ధ)	22 65

అట్లాంటా వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	22.71
నేటి ముగింపు వెల	2..84

విజ్ఞప్తి

మా తండ్రిగారైన కురుకూరి సుబ్బారావుగారు 5-4-1945 నేడిన కీర్తిశేషులైరి. వారి కర్మకాండ మంతయు మా స్వగ్రామమైన ఛేమర్లోలు లో జరుపుటకు అక్కడకు పోయి యుండుటచే తిలోదకము అనివార్యమైనందున మా ఆలస్యమునకు మన్నించి పూర్వము వలెనే మా యందు ఆదరాభిమానములుంచి, తమ దయగల ఆర్డర్లు ఇచ్చెడుచు నన్ను ప్రోత్సహింప గలందులకు వినయపూర్వకముగా వేడుచున్నాను.

బెజవాడ. 4-5-45.

కురుకూరి సుబ్బారావు సన్,
ప్రొప్రయిటరు:
సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

అత్యుష్ణము, శుక్రనష్టము

మేహ(మూత్రనాళ) వ్యాధులు, స్త్రీల కుసుమవ్యాధులు, పాండిరోగము, బోదివూత, క్షీణించిన శెగ(గనేరియా) మొదలగువ్యాధులకు మా

హేమసుందర రసము

నిర్మూలించును. అనుపానము, పథ్యము మందుపై తెలుపబడును. 20 దినములకు 1 రూ॥ కూ. 4/- పోస్టుఖర్చు 12 అ. ప్రత్యేకం. మూవర్ణ ఇంకును సమస్తఆయుర్వేదౌషధములు లభించును.

చరకాశ్రమము: 92, పట్నంబజారు :: గుంటూరు.

బ్రాంచీలు: 1. తొంబెపువారి ఓల్డింగ్, రాజమండ్రి. 2. నరసాపురం. 3. వరంగల్. 4. కందుకూరు, 5. 2922, నాలాబజారు, సికింద్రాబాదు.

జె. డబ్ల్యు. డిపో వారి

గ్రేట్ టానిక్.

ఆహారంగాను ఔషధంగానూ గుణం జేసేదిది.

మనమూలికాప్రభావం పసి పిల్లల ప్రాణ పంజరం

దీని ఉపయోగమున పిల్లలకారోగ్యంతోబాటు తల్లిదండ్రులకు సుఖనిద్రయుగల్గు.

ఏజెంట్సు. వి. యస్. నారాయణస్టోర్సు హెడ్ ఆఫీసు కాకినాడ.
ఏజెంట్సు: దక్షిణదేశానికి
కేశవరాం & కో. 556. తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.

AAA 20:

వైమానిక దళములో గ్రౌండ్ ఆఫీసర్ల ఉద్యోగాలు కాళిగాయున్నవి

వయస్సు 28 నుండి 45 వరకు

మంచి విద్యావంతులై, 28 నుండి 45 సంవత్సరములలోగా వయస్సుగల పురుషులు కమిషన్డ్ ఉద్యోగాలకు తక్షణమే కావలసియున్నారు. రాయల్ ఇండియన్ వైమానిక దళము. క్రింద కనుబరచిన శాఖలలో ఉద్యోగాలు కాళీగాయున్నవి.

రాయల్ ఇండియన్ వైమానిక దళము

ఫోటోగ్రాఫర్ (గ్రౌండ్).
సిగ్నల్స్ (రాడర్)
సిగ్నల్స్ (గ్రౌండ్)
ఎక్విప్‌మెంట్
విద్య
ఎంజినియరింగ్—అకౌంట్స్
అడ్మినిస్ట్రేషన్ (సాధారణ)
అడ్మినిస్ట్రేషన్ (కోడ్ మరియు సైఫర్)

జ్ఞాపక ముంచుకొనుడు ఆర్. ఐ. ఎ. యఫ్. లో సంపాదించిన అనుభవము శాంతి స్థాపనపైన తరువాత అధిక లాభదాయకముగా నుండును. సివిల్ ఉద్యోగాలకు శిక్షణ పొందినవారే కావలసియుండరు. ఇదిగాక యుద్ధములో పాల్గొన్నవారికిగాను తమ అధీనము నందుండు శాఖలలో అనేక ఉద్యోగములను అట్టే పొడిగించుటకు ప్రభుత్వమువారు తగు ఏర్పాట్లు చేసినారు, దీనికి తోడు యుద్ధములో పాల్గొన్నవారు యుద్ధానంతరము వీర్వత్తి వ్యాపారముసైనను చేయ ఇచ్ఛగించిన, వాటికి తగిన శిక్షణయొసగు ఏర్పాట్లుకూడ చేసియున్నారు.

యోగ్యతల పూర్తి వివరములను ఈ క్రింది చిరునామాను వ్రాసి తెలుసుకొనవచ్చును

స్టాఫ్ ఆఫీసర్ రిక్రూటింగు,
కుబ్బాక్‌రోడు, బెంగుళూరు
ఆర్. ఐ. ఏ. ఎఫ్. జి. డి (పైలట్సు) రిక్రూటింగు ఆఫీసరు,
పుదుపేట లైన్సు, మౌంట్‌రోడ్, మదరాసు.
ఏ రిక్రూటింగు లేదా టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరుకైనను; సెక్రటరీ, ప్రావిన్షియల్ బోర్డు, సెనేట్ హౌస్, చేపాక్ క్రికెట్ గ్రౌండ్, మద్రాసుకైనను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G.T. Madras.